@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
విజయవాడ
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సంపుటి : 2
సంచిక : 260
శుక్రవారం 9 అక్టోబర్ 2026
పేజీలు : 8 వెల : 5/-




తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

## దేశం 5జీ-రీచ్‌అవుట్ భవిష్యత్తు వైపు పయనిస్తోంది



- టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకే 'డిజిటల్ ఇండియా'
- డిజిటల్ ఇండియా అనేది టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తెచ్చే దిశగా జరిగిన ప్రయత్నమే
- ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో మోదీ ప్రసంగించారు.
- "డిజిటల్ అంతరం రూపంలో దేశం పెద్ద సవాలును ఎదుర్కొంటోంది
- గత 10-12 ఏళ్లుగా మొబైల్ ఫోన్ ఆధునిక సమాచార సాధనంగానే కాకుండా, సుపరిపాలనకు ఒక ముఖ్య సాధనంగా కూడా ఆవిర్భవించింది
- మొబైల్ ఫోన్ డిజిటల్ ఇండియా దార్శనికతకు కేంద్ర బిందువు

# పెండింగ్ సమస్యలు పరిష్కరించండి



- ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ
- రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక పరిస్థితిపై వివరణ
- దిల్లీలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురుతో సమావేశం
- దేశవ్యాప్తంగా రహదారుల నెట్‌వర్క్, పవర్ గ్రిడ్ వంటివి ఎన్డీయే ప్రభుత్వాల హయాంలోనే జరిగాయి
- ఇప్పుడు నదుల అనుసంధానం ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తే వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది

**అమరావతి**

దిల్లీలో రెండో రోజు సీఎం చంద్రబాబు వరుస భేటీలతో బిజీబిజీగా గడిపారు. ఈ క్రమంలోనే చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోదీతో సుమారు గంటన్నరపాటు సమావేశమయ్యారు. ప్రధాని నివాసం సెవన్ లోకకల్యాణ్ మార్గ్‌లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా నదుల అనుసంధానంపై ఇరువురు చర్చించారు. పోలవరం ప్రాజెక్ట్ తాజా నివేదికతో పాటు గోదావరి కావేరి నదుల అనుసంధానం వల్ల కలిగే లాభాలను మోదీకి ముఖ్యమంత్రి వివరించారు. ఈ అనుసంధానం జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు నీరు సమృద్ధిగా అందుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా రహదారుల నెట్‌వర్క్, పవర్ గ్రిడ్ వంటివి ఎన్డీయే ప్రభుత్వాల హయాంలోనే జరిగాయని మోదీకి చంద్రబాబు వివరించారు. ఇప్పుడు నదుల అనుసంధానం ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తే వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని - మిగతా3లో

## మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత



- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను చంద్రబాబు కొనసాగిస్తున్నారు
- పర్చూరు నియోజకవర్గంలో పర్యటించిన అనిత
- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న హోంమంత్రి
- గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించడం శుభపరిణామమని వ్యాఖ్య



## చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతాం

- సీఈసీ రాజీనామా చేయాల్సిందే'
- మోదీ, షాకు సద్బుద్ధి కలగాలని రాజ్‌ఘాట్ వద్ద ఇండీ నేతల ప్రార్థనలు
- రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించిన ఇండీ కూటమి నేతలు
- కన్నాట్‌ప్లేస్ నుంచి రాజ్‌ఘాట్‌కు ర్యాలీగా చేరుకున్న ఇండీ కూటమి నేతలు
- మోదీ, అమిత్ షాకు సద్బుద్ధి కలగాలని రాజ్‌ఘాట్ వద్ద నేతల ప్రార్థనలు



## సీఈసీ, కమిషనర్ల నియామకాలు రద్దు చేయాలి.. సుప్రీంకోర్టులో పిటిషన్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్
- ఇద్దరు కమిషనర్ల నియామకం, 2023 చట్టంపైనా పిటిషన్‌లో అభ్యంతరం
- సెలక్షన్ కమిటీ నుంచి సీజేఐని తొలగించడాన్ని ప్రశ్నించిన పిటిషనర్
- సీఈసీ రాజీనామా కోరుతూ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు

# పెట్టుబడులతో రండి.. ఫలాలు అందుకోండి

- సీఐఐతో 3 దశాబ్దాలుగా అనుబంధం
- దిల్లీ సీఐఐ సదస్సులో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో ఇండియా నంబర్ 1గా ఉంది
- భారత్‌లో సింగిల్ పవర్ గ్రిడ్ ఉందని, అమెరికాలో కూడా ఇది లేదు
- ఐటీ కేంద్రంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా
- నేను తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు తెలంగాణ తలసరి ఆదాయంలో నంబర్ 1గా ఉంది



**అమరావతి**

విశాఖలో నవంబర్‌లో జరగనున్న సీఐఐ సదస్సులోనే ఎస్క్రో ఖాతాను ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన పారిశ్రామికవేత్తలందరికీ ఈ ఖాతా నుంచే నేరుగా రాయితీలు, ప్రోత్సాహకాలను చెల్లిస్తామని స్పష్టం చేశారు. గతేడాది నిర్వహించిన సదస్సులో ఈ హామీ ఇచ్చామని గుర్తు చేసిన చంద్రబాబు ఏడాదిలోనే ఖాతాను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. విశాఖలో నవంబర్‌లో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు సన్నాహకంగా దిల్లీలో ఏర్పాటు చేసిన సీఐఐ సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. సీఐఐతో తనకు మూడు దశాబ్దాలుగా అనుబంధం ఉన్నట్లు గుర్తు - మిగతా3లో



## పార్టీ కంటే ఎవరూ గొప్ప కాదు

- అందరూ కట్టుబడి పని చేయాలి
- ఐటీడీపీని మరింత బలోపేతం చేయాలని లోకేశ్ దిశానిర్దేశం
- ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఐటీడీపీని సాంకేతికంగా బలోపేతం చేయాలి
- వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలి

**అమరావతి**

ఐటీడీపీలో వ్యక్తుల కంటే వ్యవస్థకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇవాళ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఐటీడీపీపై నిర్వహించిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థను మరింత బలోపేతం చేసేందుకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని - మిగతా3లో



## సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు

- జస్టిస్ దీపాంకర్ దత్తా
- దేశంలో పెరిగిపోతున్న నేరాల గురించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- గతంలో హత్య కేసుల్లో శిక్షలు 'అరుదైన వాటిలో అత్యంత అరుదైన' సిద్ధాంతం ఆధారంగా ఉండేది
- 'క్షమా గుణానికి ఎక్కడో ఒక చోట ఎండ్ కార్డ్ పడాలి

## బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక ఎన్నికలు

- స్థానిక సంస్థల ఏర్పాట్లపై అధికారులతో ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్
- స్థానిక సంస్థల ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం
- ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు



# దేశం 5జీ-రీచ్‌అవుట్ భవిష్యత్తు వైపు పయనిస్తోంది

'డిజిటల్ ఇండియా' కార్యక్రమం టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తెచ్చే దిశగా జరిగిన ఒక ప్రధాన ప్రయత్నంగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. సాంకేతికత అనేది డిజిటల్ అంతరాన్ని తగ్గించి, కేవలం వనరులు ఉన్న కొద్దిమందికే పరిమితం కాకుండా సమాజంలోని ప్రతీ ఒక్కరికీ అందాలనేదే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ పరివర్తనలో మొబైల్ ఫోన్‌ను కేంద్ర బిందువుగా మార్చడం ద్వారా సాధారణ పౌరులకు కూడా అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి వచ్చిందని అన్నారు. దేశ రాజధాని దిల్లీలోని యశోభూమిలో జరిగిన పదో ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ)లో ఈ మేరకు ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

"డిజిటల్ అంతరం రూపంలో దేశం పెద్ద సవాలును ఎదుర్కొంటోంది. గత 10-12 ఏళ్లుగా మొబైల్ ఫోన్ ఆధునిక సమాచార సాధనంగానే కాకుండా, సుపరిపాలనకు ఒక ముఖ్య సాధనంగా కూడా ఆవిర్భవించింది. మొబైల్ ఫోన్ డిజిటల్ ఇండియా దార్శనికతకు కేంద్ర బిందువుగా నిలిచింది. సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం టెలికాం రంగంలో సంస్కరణలు చేపట్టింది. ఆ రంగంలో మౌలిక సదుపాయాలను విస్తరించింది. మొబైల్ ఫోన్లు, ఇతర టెలికాం హార్డ్‌వేర్‌లు దేశంలోనే తయారయ్యేలా చూడటంపై దృష్టి సారించింది. దేశంలోని ప్రతి జిల్లాకు 5జీ కనెక్టివిటీ చేరుకుంది. ప్రస్తుతం 5.5 లక్షలకు పైగా బేస్ స్టేషన్లు ఈ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నాయి. 2022తో పోలిస్తే మొబైల్ ఇంటర్నెట్ వేగం పది రెట్లు పెరిగింది. దేశం 5జీ-రీచ్‌అవుట్ భవిష్యత్తు వైపు పయనిస్తోంది. "

**'మొబైల్ ఫోన్ సుపరిపాలనకు కీలకంగా మారింది'**

ప్రభుత్వ పథకాల పంపిణీలో మొబైల్ ఫోన్లు, డిజిటల్ కనెక్టివిటీ పోషిస్తున్న పాత్రను ప్రధాని మోదీ ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ) ద్వారా రూ.50 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు



బదిలీ అయ్యాయని అన్నారు. ఆ డబ్బు తప్పుడు చేతుల్లోకి వెళ్లకుండా నివారించడం ద్వారా సుమారు రూ.5 లక్షల కోట్లు ఆదా చేశామని వివరించారు. వందలాది ప్రభుత్వ సేవలు ఇప్పుడు మొబైల్ ఫోన్లలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పథకాల నగదు నేరుగా లబ్ధిదారుల మొబైల్ ఫోన్లకు లింక్ అయిన బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ అవుతున్నాయని వెల్లడించారు.

"ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా లబ్ధిదారుల మొబైల్ ఫోన్లకు లింక్ అయిన బ్యాంకు ఖాతాలకు రూ. 50 లక్షల కోట్లు చేరాయి. తత్ఫలితంగా సుమారు రూ.5 లక్షల కోట్లు ఆదా అయ్యాయి. ఈ మొత్తం తప్పుడు చేతుల్లోకి వెళ్లకుండా నివారించాం. ఇలాంటి అవకతవకలను అరికట్టే ప్రయత్నాలను కొనసాగించడానికి నేను కట్టుబడి ఉన్నాను. పీఎం కిసాన్ కింద రూ. 4 లక్షల కోట్లను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేశాం. ఈ డబ్బు వారి ఖాతాలో జమ అయినప్పుడు రైతుల మొబైల్ ఫోన్‌లకు నోటిఫికేషన్ వస్తుంది. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను గతంలో పొందలేని కోట్లాది మంది చిన్న రైతులకు ఈ డబ్బు అందింది. మొబైల్ ఫోన్ ఇకపై కేవలం సమాచార మార్పిడి లేదా చాటింగ్ సాధనం మాత్రమే కాదు. ఇది పౌరులకు తక్కువ ప్రయాణం, తక్కువ నిరీక్షణ, తక్కువ ఖర్చు, ఎక్కువ సౌకర్యాన్ని కల్పించింది" అని మోదీ వ్యాఖ్యానించారు.

టెలికాం రంగంలో భారత్ సాధించిన ప్రగతిలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని మోదీ అన్నారు. గత కొన్నేళ్లుగా ఈ వేదిక దేశ ప్రగతిని, దాని ఆకాంక్షలను ప్రతిబింబించే ఒక వేదికగా ఆవిర్భవించిందని అభిప్రాయపడ్డారు. గత దశాబ్ద కాలంలో దేశ టెలికాం మౌలిక సదుపాయాల విస్తరణను కూడా ప్రధాని ప్రముఖంగా ప్రస్తావించారు. ఇందులో భాగంగా మారుమూల ప్రాంతాలలో సెల్ టవర్ల ఏర్పాటు, ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్‌ల విస్తరణ, డేటా మరింత అందుబాటులోకి రావడం వంటి అంశాలను వివరించారు.

**ఆ మోసాలపై వరల్డ్‌వైడ్ ఫ్రేమ్‌వర్క్ ఉండాలి : మోదీ**

సైబర్ మోసాలు, డీప్‌ఫేక్‌లు, డిజిటల్ నేరాలను ఎదుర్కోవడానికి ప్రపంచవ్యాప్త చట్రం (ఫ్రేమ్‌వర్క్) కావాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. డిజిటల్ మోసాలు దేశ సరిహద్దులను దాటాయని, అందుకే సంబంధిత వర్గాలన్నీ సమన్వయంతో పనిచేయాలని కోరారు. డిజిటల్ మోసాలను అరికట్టడానికి ప్రభుత్వాలు, టెక్నాలజీ కంపెనీలు, టెలికాం ఆపరేటర్లు, ఆర్థిక సంస్థలు యంత్రాంగాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజల నమ్మకాన్ని పొందినప్పుడే టెక్నాలజీ విస్తృత స్థాయికి చేరుకోగలదని అభిప్రాయపడ్డారు.

**ఐఎంసీపై సింధియా ప్రశంసలు**

భారత్‌కు ప్రపంచ సాంకేతిక ఆశయాలను ముందుకు నడిపించడానికి అవసరమైన మానవ వనరులు (మ్యాన్‌పవర్, చలనశీలత(మొబిలిటీ), దృక్పథం(మైండ్‌సెట్) ఉన్నాయని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అభిప్రాయపడ్డారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) దేశ సాంకేతిక సామర్థ్యాలను ప్రపంచానికి ప్రదర్శించే వేదికగా పరిణామం చెందాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అత్యంత తక్కువ ధరకే డేటా అందిస్తున్న దేశాల్లో భారత్ ఒకటిగా ఉందని అన్నారు. బ్రాడ్‌బ్యాండ్ చందాదారుల సంఖ్య దశాబ్దం క్రితం కేవలం 6 కోట్లు ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 110 కోట్లు దాటిందని చెప్పారు.

# చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతాం

స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ ఆశీస్సులతో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ ఎంపీలు స్పష్టం చేశారు. జజుజ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ ఆందోళన ఆగదని తేల్చి చెప్పారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో కలిసి దాదాపు 300 మంది ఉభయ సభల ఎంపీలు బస్సులో రాజ్ ఘాట్‌కు వెళ్లారు. జాతిపిత మహాత్మా గాంధీ స్మారకం వద్ద ఒక్కొక్కరుగా నివాళులర్పించారు. దిల్లీలో శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళన చేయనున్నట్లు తెలిపారు.

అంతకుముందు మాట్లాడిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఓట్ల దొంగతనం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, యువత సమస్యలన్నీ ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని చెప్పారు. జవహర్ లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ, వల్లభ్ భాయ్ పటేల్ వంటి మహానాయకులు సాధించి పెట్టిన స్వేచ్ఛను, ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం లాక్కుంటోందని ఆరోపించారు. లోక్?సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తమను రెండు రోజులుగా నిరసన తెలపకుండా అడ్డుకున్నారని, మొదటి రోజు ఎన్నికల సంఘం వద్ద, బుధవారం జంతర్ మంతర్ వద్ద అడ్డుకుని దాడులు చేశారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రహోంమంత్రి అమిత్ షా, జజుజ జ్ఞానేష్ కుమార్, మోహన్ భగవత్ లు నేరపూరిత కుట్ర ద్వారా రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఓట్లను దొంగిలించి దేశాన్ని హైజాక్ చేశారని, త్వరలోనే ఆ నలుగురిని చట్టం ముందుకు తెస్తామన్నారు.

"రాజ్యసభ, లోక్‌సభలకు చెందిన సుమారు 300 మంది ఎంపీలు శాంతియుతంగా నిరసన తెలపాలని భావిస్తున్నారు. రెండు రోజులుగా మమ్మల్ని నిరసన చేయనివ్వకుండా అడ్డుకుంటున్నారు. మొదటి రోజు, మమ్మల్ని ఎన్నికల సంఘం కార్యాలయం బయట అడ్డుకున్నారు. ఆ తర్వాత, జంతర్ మంతర్ వద్ద నిరసన తెలపాలని మేము భావించాము. బుధవారం మీరు చూసినట్లుగా, మమ్మల్ని అక్కడ కూడా అడ్డుకున్నారు. మా వాళ్లపై దాడులు చేశారు. మా వాళ్లను



కొట్టారు. వాళ్లకు శిక్ష పడుతుంది. ఇది మా హామీ. వాస్తవం ఏమిటంటే నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్, మోహన్ భగవత్?లు ఒక నేరపూరిత కుట్ర ద్వారా దేశాన్ని హైజాక్ చేశారు. రాజ్యాంగాన్ని నాశనం చేశారు. ఓట్లను దొంగిలించారు. దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ప్రతిపక్షంగా మేము హామీ ఇస్తున్నాం. వారిని న్యాయస్థానం ముందు నిలబెడతాం. ఈ నలుగురిని చట్టం ముందు నిలబడటాన్ని మీరు చూస్తారు."

**రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అపాయింట్‌మెంట్ కోరిన ఇండీ కూటమి**

ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలవనున్నారు. అందుకోసం అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. ఆ సమయంలో ఎన్నికల సంఘంపై వస్తోన్న ఆరోపణలకు సంబంధించి వినతి పత్రం సమర్పించనున్నారు. ఇందులో పాల్గొనేందుకు బంగాల్ మాజీ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఇప్పటికే దిల్లీకి చేరుకున్నారు.

**'చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతాం'**

ఇదిలా ఉండగా, సీఈసీకి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టిన ఇండీ కూటమి ఎంపీలు పట్ల దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలపై మధ్యప్రదేశ్ కాంగ్రెస్ గురువారం భోపాల్‌లో ఆందోళన నిర్వహించింది. వ్యాపమ్ స్క్వేర్ నుంచి బోర్డ్ ఆఫీస్ స్క్వేర్ వరకు కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "ఓటును కాపాడండి, దేశాన్ని కాపాడండి" అనే నినాదంతో భోపాల్ నగర జిల్లా కాంగ్రెస్ కమిటీ నిర్వహించిన ఈ నిరసనలో సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ సహా పలువురు పాల్గొన్నారు. ఓటు హక్కును కాపాడుకునేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో తమ చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతామని తెలిపారు.

# రియాద్‌పై హూతీల దాడులు
# విమాన సర్వీసులు రద్దు చేసిన భారత్

సౌదీ అరేబియాలో పరిస్థితులు ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారాయి. రియాద్‌లోని కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఆభా అంతర్జాతీయ విమానాశ్రయాలను లక్ష్యంగా చేసుకుని హూతీ రెబల్స్ దాడులకు పాల్పడటంతో విమాన రాకపోకలపై ప్రభావం పడింది. భద్రతా కారణాలతో భారత్‌కు చెందిన పలు విమానయాన సంస్థలు రియాద్ సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేశాయి. ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ రియాద్‌కు వెళ్లే, అక్కడి నుంచి వచ్చే విమానాలను అక్టోబర్ 10 వరకు రద్దు చేస్తున్నట్లు ప్రకటించాయి. ప్రస్తుత పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని సంస్థలు తెలిపాయి. రద్దైన టికెట్లకు పూర్తి రిఫండ్ లేదా ఉచితంగా మరో తేదీకి మార్చుకునే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించాయి. గురువారం దిల్లీ నుంచి రియాద్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం కూడా పరిస్థితుల నేపథ్యంలో తిరిగి దిల్లీకి వచ్చేసింది. అనంతరం ఆ విమానాన్ని రద్దు చేశారు. ప్రయాణికులకు పూర్తి రిఫండ్ అందిస్తామని ఎయిరిండియా తెలిపింది. కోచి నుంచి రియాద్‌కు వెళ్లాల్సిన రెండు విమానాలు కూడా రద్దయ్యాయి. కోచి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గురువారం రాత్రి బయల్దేరాల్సిన అకాసా ఎయిర్ క్యూ523, సౌదియా ఎస్వీ775 విమానాలను రద్దు చేశారు. ఈ విమానాల్లో టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థల కస్టమర్ కేర్‌ను సంప్రదించి తదుపరి ప్రయాణ ఏర్పాట్ల గురించి తెలుసుకోవాలని విమానాశ్రయ అధికారులు సూచించారు. రియాద్‌లోని కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు ఆభా విమానాశ్రయంపై అక్టోబర్ 6, 7 తేదీల్లో దాడులు జరిగినట్లు సౌదీ అధికారులు తెలిపారు. ఈ ఘటనల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, 36 మంది గాయపడ్డారు. ఆభా విమానాశ్రయంలో ఇద్దరు మృతి చెందగా, 28 మంది గాయపడ్డారు. కింగ్ ఖలీద్ విమానాశ్రయంపై జరిగిన దాడిలో ఒకరు మరణించగా, ఎనిమిది మంది గాయపడ్డారు. ఆ దాడులకు యెమెన్‌లోని హూతీ మిలీషియా బాధ్యత వహించినట్లు సమాచారం. రియాద్ వైపు ప్రయోగించిన రెండు బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకుని ధ్వంసం చేసినట్లు సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలు తెలిపాయి. ఖమీస్ ముషైత్ వైపు వచ్చిన మరో క్షిపణిని కూడా అడ్డుకున్నట్లు వెల్లడించాయి. క్షిపణులను అడ్డుకునే సమయంలో కిందపడిన శకలాల కారణంగా రియాద్‌లోని ఓ కిండర్‌గార్టెన్, ఓ వైద్య కేంద్ర భవన సముదాయానికి నష్టం వాటిల్లినట్లు సౌదీ పౌర రక్షణ విభాగం తెలిపింది. దాడులకు ప్రతిస్పందనగా సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలు యెమెన్‌లో హూతీలకు చెందిన 82 సైనిక లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు ప్రకటించాయి. సౌదీలోని పౌరులు, పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్న దాడులను సహించబోమని సంకీర్ణ దళాల ప్రతినిధి హెచ్చరించారు. ఇక దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం పూర్తిగా ఆమోదయోగ్యం కాదని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపిన భారత్.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. సౌదీ ప్రజలకు, ప్రభుత్వానికి భారత్ అండగా ఉంటుందని పేర్కొంది.

**భారతీయులకు సూచనలు**

మరోవైపు సౌదీలోని భారతీయులకు రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం కీలక సూచనలు చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని, అవసరమైనప్పుడు ఇళ్లలోనే ఉండాలని సూచించింది. స్థానిక అధికారులు అధికారికంగా జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరింది. దాడులకు సంబంధించిన వీడియోలు, వార్తలను ధృవీకరణ లేకుండా ఫార్వర్డ్ చేయడం లేదా సోషల్ మీడియాలో మళ్లీ పోస్టు చేయవద్దని హెచ్చరించింది. రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం, జెడ్డాలోని కాన్సులేట్ సాధారణంగానే పనిచేస్తున్నాయని తెలిపింది.

## సీఈసీ, కమిషనర్ల నియామకాలు రద్దు చేయాలి.. సుప్రీంకోర్టులో పిటిషన్



దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్న తరుణంలో, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ నియామకానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయనతో పాటు మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్ల నియామకాలను సవాలు చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి నియామకాలను రద్దు చేయాలని పిటిషనర్ కోరారు. ఎన్నికల కమిషనర్ల నియామకం ప్రక్రియకు సంబంధించి తీసుకువచ్చిన 2023 చట్టాన్ని సైతం ఈ పిటిషన్‌లో సవాలు చేశారు. ముఖ్యంగా కమిషనర్లను ఎంపిక చేసే కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని (సీజేఐ) తొలగించడాన్ని పిటిషనర్ తీవ్రంగా తప్పుబట్టారు. మరోవైపు, 'సర్' ప్రక్రియను రద్దు చేయాలని, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ పాల్గొన్నారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా ఒక్కటే తమ అంతిమ లక్ష్యం కాదని, ఆయన స్థానంలో మరొకరు వచ్చినా మార్పు ఉండదని, అందుకే ఆ వివాదాస్పద ప్రక్రియనే పూర్తిగా రద్దు చేయాలని నిరసనకారులు స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థలో సమూల ప్రక్షాళన జరగాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీ నుంచి సీజేపీ, వివిధ విద్యార్థి సంఘాలు సుదీర్ఘ పోరాటాలకు పిలుపునిచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఢిల్లీ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా భారీగా పోలీసు, భద్రతా బలగాలను మోహరించేందుకు సిద్ధమవుతోంది.

## సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు



మరణశిక్షలను జీవిత ఖైదుగా మార్చే విషయంలో సుప్రీంకోర్టు క్షమా గుణం వల్లే దేశంలో నేరాలు పెరుగుతున్నాయని, దీనికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాలని దేశ అత్యున్నత న్యాయస్థానం జడ్జి జస్టిస్ దీపాంకర్ దత్తా వ్యాఖ్యానించారు. గతంలో హత్య కేసుల్లో శిక్షలు 'అరుదైన వాటిలో అత్యంత అరుదైన' సిద్ధాంతం ఆధారంగా ఉండేవని అన్నారు. ఎందుకంటే ఆ రోజుల్లో హత్యలు చాలా అరుదుగా జరిగేవని, కానీ ప్రస్తుత రోజుల్లో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మర్డర్ కేసులో మరణశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చుకున్న ఒక ఖైదీని ముందస్తుగా విడుదల చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షీల్ నాగులతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా ఈ వ్యాఖ్యలు చేశారు.

**'క్షమా గుణానికి ఎక్కడో ఒక చోట ఎండ్ కార్డ్ పడాలి'**

'సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు పెరుగుతున్నాయి. దీనికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాల్సిన అవసరం ఉంది. ఒక తండ్రి తన సొంత పెద్ద కుమార్తెపై అత్యాచారం చేసి, ఆమెను హత్య చేశాడు. ఆ కేసులో అతడి భార్య ఇచ్చిన సాక్ష్యం ఆధారంగా నిందితుడికి జీవిత ఖైదు పడింది. కొన్నేళ్ల తర్వాత ఆ నిందితుడు పెరోల్‌పై బయటకు వచ్చి తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినందుకు పగతో భార్యను (చిన్న కూతురి కళ్ల ముందే) దారుణంగా హత్య చేశాడు. చిన్న కుమార్తె ఇచ్చిన సాక్ష్యం ఆధారంగా అతడికి కోర్టు మరణశిక్ష విధించింది. అయితే, ఆ నిందితుడు చిన్న కూతురిని చంపలేదనే కారణంతో సుప్రీంకోర్టు అతడి మరణశిక్షను కాస్త మళ్లీ జీవిత ఖైదుగా తగ్గించింది. అందుకే సుప్రీంకోర్టు క్షమించే గుణానికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాల్సిందే' అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా పేర్కొన్నారు.

**విద్యాసంస్థల పరిసరాల్లో బీట్ పెట్రోలింగ్?ను పెంచాలి : సుప్రీంకోర్టు**

మరోవైపు, దిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఇటీవల కాలంలో జరిగిన అత్యాచార ఘటనలపై సుమోటోగా విచారిస్తున్న సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేశ రాజధాని దిల్లీలో నేరాలను గుర్తించడం, నివారించే అవసరాన్ని వివరించింది. ముఖ్యంగా విద్యాసంస్థల పరిసరాల్లో బీట్ పెట్రోలింగ్‌ను పెంచాలని దిల్లీ పోలీసులు, రవాణా శాఖ, స్థానిక పరిపాలన యంత్రాంగానికి ఆదేశించింది. అలాగే ప్రజా రవాణా వాహనాల డ్రైవర్లు, సహాయకులను కఠినంగా తనిఖీ చేయాలని సూచించింది. అవసరమైన అనుమతులు లేకుండా పనిచేస్తున్న అనధికార మద్యం దుకాణాలు, సంస్థలను గుర్తించి చట్ట ప్రకారం వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణను నవంబర్ 16కు వాయిదా వేసింది.

**'గుండాల గుండెల్లో వణుకు పుట్టాలి'**

కాగా, ఈ కేసు విచారణ సందర్భంగా మహిళలపై నేరాలకు సంబంధించి ఇటీవలే దేశ అత్యున్నత న్యాయస్థానం ఘాటు వ్యాఖ్యలు చేసింది. నేరాలకు పాల్పడే గూండాల మనసుల్లో భయం సృష్టించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ముఖ్యంగా దిల్లీలోని కొన్ని సున్నితమైన ప్రాంతాల్లో మహిళలకు భద్రత లేదనే భావన ఉందని పేర్కొంది. దిల్లీలో అసాంఘిక శక్తులు లైంగిక నేరాలకు పాల్పడకుండా నిరోధించడానికి కఠినమైన చర్యలు, మరింత పటిష్టమైన పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని దిల్లీ పోలీసులను కోరింది. మహిళలు, బాలికలపై లైంగిక నేరాలకు పాల్పడే సామాజిక వ్యతిరేక శక్తులను నిరోధించడానికి దిల్లీలో మరింత కఠినమైన, పటిష్టమైన పోలీస్ వ్యూహం అవసరమని స్పష్టం చేసింది. దేశ రాజధాని నగరమైన దిల్లీలో నేరాలను అరికట్టడం అత్యవసరమని చెప్పింది. క్షేత్రస్థాయిలో పోలీసు వ్యవస్థను బలోపేతం చేయాలని, నేరాలకు పాల్పడటానికి ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనే భావన నేరస్థుల్లో కలిగించాలని సూచించింది.

# ప్రజాసేవే లక్ష్యంగా.... కడలి నాగు ప్రజా ప్రస్థానం

**ముమ్మిడివరం, అక్టోబర్ 8 ( మీ వార్త ప్రతినిధి ):** మంచికి మారుపేరు... ఆప్యాయతకు చిరునామా... ప్రజాసేవకు అంకితమైన మనసున్న నాయకుడు -- కడలి నాగమల్లేశ్వరరావు (నాగు)

కడలి సత్యనారాయణ, అన్నపూర్ణ దంపతులకు చివరి సంతానంగా జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ మంచితనానికి మారుపేరుగా నిలిచారు. విద్యావంతుడు, సామాజిక పరిస్థితులు పట్ల అవగాహన ఉన్న వ్యక్తి గా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు.ముమ్మిడివరం మండలం అయినాపురం పంచాయతీ పరిధిలోని పెదమెట్లంక గ్రామంలో జన్మించిన ఆయన, విద్యాభ్యాసంతో పాటు సామాజిక బాధ్యతను కూడా తన జీవితంలో భాగంగా చేసుకున్నారు.



**విద్యాభ్యాసం నుంచి వ్యాపార రంగం వరకు**

నాగు ప్రాథమిక విద్యాభ్యాసం పెదమెట్లంకలో 5వ తరగతి వరకు కొనసాగింది. అనంతరం 6, 7 తరగతులను పెదకొత్తలంకలో చదివారు. 8, 9, 10 తరగతులను ముమ్మిడివరం జడ్పీ బాయ్స్ హైస్కూల్లో పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ విద్యను పశ్చిమ గోదావరి జిల్లాలోని శ్రీ వై.ఎన్.ఎం. కళాశాలలో అభ్యసించారు. అనంతరం డిగ్రీ, పీజీ విద్యను పూర్తి చేసి ఉన్నత విద్యను సాధించారు.జీవితంలో స్థిరపడాలనే సంకల్పంతో సిమెంట్, ఐరన్ వ్యాపారం నిర్వహిస్తూ తన స్వశక్తితో ముందుకు సాగారు. అయితే కేవలం వ్యక్తిగతంగా ఎదగడం మాత్రమే కాకుండా, సమాజానికి సేవ చేయాలనే ఆలోచన ఆయనలో బలపడింది.

**రాజకీయ ప్రస్థానానికి శ్రీకారం**

ప్రజలకు మరింత చేరువై సేవ చేయాలనే సంకల్పంతో 2014 సంవత్సరంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అదే సమయంలో ముమ్మిడివరం పంచాయతీ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయింది. 19వ వార్డు బీసీ మహిళా రిజర్వేషన్లో ఉండటంతో, కడలి నాగు సతీమణి శ్రీమతి కడలి సౌజన్య (ఎం ఏ. బి ఇ డి ) చదివిన ఆమె ను టీడీపీ పార్టీ అభ్యర్థిగా నియమించారు. ఆ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి ఎదురైనా నాగు ఏమాత్రం నిరుత్సాహపడలేదు. పార్టీ ఆదేశాలను పాటిస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, ప్రజలకు మరింత చేరువయ్యారు. ఆ ఓటమినే తన రాజకీయ ప్రస్థానంలో ఒక పాఠంగా తీసుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగారు.2020 సంవత్సరంలో 19వ వార్డు నుంచి మరోసారి పోటీ చేసే అవకాశం ఆయన కు అవకాశం లభించింది. దాట్ల బుచ్చిబాబు యువ నాయకులు పృథ్వి , గుత్తుల సాయి , చైర్మన్ అభ్యర్థి చెల్లి అశోక్ ఆయనపై ఉంచిన నమ్మకంతో 19వ వార్డు ఓసీ కేటగిరిలో మరోసారి అవకాశం కల్పించారు. ఆ ఎన్నికల్లో వైసీపీ పార్టీ హయాంలోని ప్రత్యర్థిపై సుమారు 250 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి, కడలి నాగు 19వ వార్డు ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం**

కౌన్సిలర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రతి మున్సిపల్ జనరల్ మీటింగ్‌లో 19వ వార్డు ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ, అభివృద్ధి పనుల కోసం అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లారు.మంచినీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుధ్యం, పెన్షన్లు, రోడ్లు, వీధి వ్యాపారులకు బ్యాంకు రుణాలు, డ్వాక్రా సంఘాల బలోపేతం వంటి అనేక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా, నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేశారు.

**కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి మరింత ఊపు**

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాట్ల బుచ్చిబాబు ఆధ్వర్యంలో 19వ వార్డులో సుమారు ?1,64,79,000/- (ఒక కోటి అరవై నాలుగు లక్షల డెబ్బై తొమ్మిది వేల రూపాయలు) విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు నాగు గారు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం, వార్డు అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావడం, పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ఆయన ప్రజాసేవలో ముఖ్య భాగంగా నిలిచాయి.

**కోవిడ్ సమయంలోనూ సేవా కార్యక్రమాలు**

కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో కూడా నాగు ప్రజలకు అండగా నిలిచారు. టీడీపీ పార్టీ తరపున పార్టీ కార్యాలయంలో ఆక్సిజన్ సిలిండర్లను అందుబాటులో ఉంచి, అవసరమైన ప్రజలకు ఉచితంగా సేవలు అందించారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అనే భావనతో ఆయన అనేక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు.

**ప్రజాసేవే మార్గం... ప్రజలే బలం**

కడలి నాగమల్లేశ్వరరావు (నాగు) రాజకీయ ప్రస్థానాన్ని పరిశీలిస్తే, పదవుల కంటే ప్రజలతో అనుబంధం, ప్రజా సమస్యల పరిష్కారం, సేవా కార్యక్రమాలు ఆయనకు ముఖ్యమైనవిగా కనిపిస్తాయి. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం ఆయనకు అలవాటుగా మారింది. తన రాజకీయ ప్రయాణంలో తనకు మార్గదర్శకులుగా నిలిచిన ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు మరియు నియోజకవర్గంలోని నాయకులు అందించిన ప్రోత్సాహాన్ని నాగు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు. "ప్రజలకు సేవ చేయాలి... ప్రజల అవసరాలకు అండగా నిలవాలి" అనే సంకల్పంతో ముందుకు సాగుతున్న కడలి నాగు ప్రజా ప్రస్థానం, 19వ వార్డు ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధానికి నిదర్శనంగా నిలుస్తోంది. ప్రజల మధ్య ఉంటూ... ప్రజల కోసం పనిచేస్తూ... అభివృద్ధి బాటలో 19వ వార్డును ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఆయన ప్రస్థానం కొనసాగుతోంది.

# ప్రజా భాగస్వామ్యంతో 'స్వచ్ఛ అమలాపురం'

## స్వచ్ఛ మహా యజ్ఞం నిరంతరం కొనసాగుతుంది: చైతన్య రాజు

**అమలాపురం, మీ వార్త ప్రతినిధి,అక్టోబర్ 8**

అమలాపురం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందిద్దాం అనే సందేశంతో అమలాపురం కిమ్స్ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో కిమ్స్ వైద్య కళాశాల అధినేత, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ కులపతి రాజమహేంద్రవరం కె .వి. వి సత్యనారాయణ రాజు చైతన్య రాజు నిర్వహణలో స్వచ్ఛ అమలాపురం కార్యక్రమం ప్రజా భాగస్వామ్యంతో అక్టోబర్ 10వ తేదీ శనివారం ఉదయం7 గంటల నుంచి 10 గంటల వరకు అమలాపురం పట్టణంలో 36 వార్డుల్లో 36 బస్సుల్లో 3600 మంది కిమ్స్ వైద్య కళాశాల విద్యార్థులు అధ్యాపకులు సిబ్బందితో "స్వచ్ఛ అమలాపురం" మహా యజ్ఞం నిర్వహించబడుతున్న నేపథ్యంలోఅ ఈరోజున పట్టణం లోని ప్రముఖులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు,విశ్రాంత ఉద్యోగులు, రెవిన్యూ సిబ్బంది విచ్చేసి తాము కూడా ఈ కార్యక్రమం లో భాగస్వాములు అవుతున్నట్లు ప్రకటించారు. మున్సిపల్ పరిధిలోని 36 వార్డుల్లో ఒక్కొక్క వార్డులో వారి పరిధిలో



స్వచ్ఛ అమలాపురం కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రముఖుల సమావేశంలో చైతన్య రాజు మాట్లాడుతూ "స్వచ్ఛ అమలాపురం "కార్యక్రమం మనందరిదీ అని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజలు , స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యాసంస్థలు, విశ్రాంత ఉద్యోగులు, రెవిన్యూ ఉద్యోగులు,ఉపాధ్యాయ సంఘాలు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమానికి సహకరిస్తున్నందుకు ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ఆరోగ్య కోసం, ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రత కోసం,స్వచ్ఛ యజ్ఞం నిరంతరం కొనసాగుతుందని త్వరలో కామన గరువు పంచాయితీ, ముమ్మిడివరం నగర పంచాయతీ, కొత్తపేట, రావులపాలెం గన్నవరం , రాజోలు ప్రాంతాల్లో స్వచ్ఛ యజ్ఞం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఇంటి నుండి వీధి నుండి స్వచ్ఛత మొదలైతే ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు . స్వచ్ఛ అమలాపురం కార్యక్రమం ఆహ్వాన పత్రికలను చైతన్య రాజు వారికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో కిమ్స్ వైద్య కళాశాల వైస్ ప్రెసిడెంట్ మోహన్ రాజు, ఏపీ తహసిల్దార్ వి.ఎస్ .దివాకర్, ఉపాధ్యాయ సంఘాల జిల్లా జే.ఈ.సీ చైర్మన్ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పప్పుల శ్రీరామ చంద్ర మూర్తి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పల్లంరాజు జిల్లా ఎస్టి.యు అధ్యక్షులు పి.దోరబాబు, మాజీ సర్పంచి బి. ఆశీర్వాదం విశ్రాంత ఉపాధ్యాయుడు ఎస్ .వి..నాయుడు,,బి. ఎన్ జి ఎస్ . గుప్త, ఉమ్మడి జిల్లా జెఎసి అధ్యక్షులు జీ. రామ్మోహన్ , రాష్ట్ర ఎస్ టి యు వైస్ ప్రెసిడెంట్ ఎన్..శివప్రసాద్, ఎన్ .సత్యనారాయణ ,బి ఎం బి ఎస్ గుప్తా, ఏ. రామానాయుడు రెవిన్యూ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్ని ఈ కార్యక్రమంలో పాల్గొంటామని వారు తెలిపారు.

# అమలాపురం లో మందుల దుకాణాలు, లాడ్జిల్లో ఈగల్ బృందం, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు

**అమలాపురం, మీ వార్త ప్రతినిధి,అక్టోబర్ 8**

?డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలో ఈగల్ బృందం, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మరియు లోకల్ పోలీసులు సంయుక్తంగా పలు మందుల దుకాణాలు, లాడ్జిల్లో తనిఖీలు నిర్వహించారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించరాదని, నిషేధిత/మత్తు కలిగించే ఔషధాల నిల్వల రికార్డులను సరిగ్గా నిర్వహించాలని మెడికల్ షాపుల నిర్వాహకులను హెచ్చరించారు. ?యువత మత్తు పదార్థాల బారిన పడకుండా ఉండటమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. ?లాడ్జిల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే యజమానులు వెంటనే అప్రమత్తమై టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని సూచించారు. ?ఈ తనిఖీల్లో కోనసీమ జిల్లా ఈగల్ ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్ జి.వెంకటేశ్వరరావు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, అమలాపురం టౌన్ ఎస్సై శ్రీనివాస్, ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు



## పెట్టుబడులతో రండి.. ఫలాలు అందుకోండి

-మొదటిపేజీ తరువాయి

చేశారు. డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో ఇండియా నంబర్ 1గా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. భారత్‌లో సింగిల్ పవర్ గ్రిడ్ ఉందని, అమెరికాలో కూడా ఇది లేదని చెప్పారు. రోడ్ గ్రిడ్ విషయంలో భారత్ రెండో స్థానంలో ఉన్నట్లు చెప్పారు. "1895లో సీఐఐ కోల్‌కతాలో ఏర్పాటైంది. 1996 ప్రాంతంలో నేను సీఐఐని ప్రమోట్ చేశాను. 1990లో వచ్చిన ఐటీ విప్లవాన్ని నేను అందిపుచ్చుకున్నా. ఐటీ కేంద్రంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా. నేను తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు తెలంగాణ తలసరి ఆదాయంలో నంబర్ 1గా ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. పెట్టుబడిదారులు అనుమతి కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేదు. అంతా ఆన్‌లైన్‌లోనే. రియల్ టైమ్‌లో పరిష్కరించేలా చర్యలు చేపట్టాం. ఏపీలో డిజిటల్ హబ్, డేటా సెంటర్లు వస్తున్నాయి. ఇటీవలే రాయలసీమ ప్రాంతంలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టును ప్రారంభించాం" అని చంద్రబాబు తెలిపారు.

**పరిపాలనలో కృత్రిమ మేధస్సు**

"రాష్ట్రంలో సముద్ర తీరాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రచిస్తున్నాం. ప్రతి 50 కి.మీకు పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్ ఉండేలా ప్లాన్ చేస్తున్నాం. పోర్టుల అనుసంధానానికి, కారిడార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేశాం. పుట్టపర్తిలో డిఫెన్స్, ఏరోస్పేస్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం. అతిపెద్ద రక్షణ తయారీ కేంద్రానికి రాష్ట్రంలో అడుగులు పడ్డాయి. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా రంగాల్లో రాష్ట్రం నుంచి ఎగుమతులకు చర్యలు చేపట్టాం.

పరిపాలనలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు జోడించి సేవలు వేగవంతం చేశాం. రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీతో సేవల వేగవంతానికి చర్యలు చేపట్టాం. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ప్రారంభానికి చర్యలు ప్రారంభించాం. అమరావతిని గ్లోబల్ టెక్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

"దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ప్రారంభానికి చర్యలు ప్రారంభించాం. అమరావతిని గ్లోబల్ టెక్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేశాం. విశాఖను ప్రపంచంలోనే అత్యంత సుందరమైన నగరంగా తీర్చిద్దేలా ప్రణాళికలు. రాష్ట్రాభివృద్ధికి బిల్డ్ ఏపీ నినాదాన్ని ముందుకు తెచ్చాం. ప్రధాని మోదీ కాంక్షిస్తున్న 2047 నాటికి వికసిత్ భారత్ సాధ్యం. భారత్ అభివృద్ధి ఇప్పుడిప్పుడే మరింత వేగం పుంజుకుంది. మరో 15 ఏళ్లలో నూతన భారత్‌ను చూస్తాం. మోదీ నాయకత్వంలో ఇండియా గ్రోత్ అన్‌స్టాపబుల్. పెట్టుబడులతో రండి, ఫలాలు అందుకోండి." –

## పార్టీ కంటే ఎవరూ గొప్ప కాదు

-మొదటిపేజీ తరువాయి

లోకేశ్ చెప్పారు. వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని లోకేశ్ పేర్కొన్నారు. ఐటీడీపీ కమిటీల నియామకాలను త్వరగా పూర్తి చేయడంతో పాటు సభ్యులందరినీ 'మై టీడీపీ యాప్'తో అనుసంధానించాలని సూచించారు. ఇతర పార్టీ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ సాంకేతికంగా ఐటీడీపీ మరింత బలోపేతం కావాలని లోకేశ్? దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో పల్లా శ్రీనివాసరావు, చింతకాయల విజయ్?తో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్స్‌తో లోకేశ్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్న సీనియర్ల అనుభవాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పార్టీ లైన్‌కు కట్టుబడి ప్రతి నాయకుడు పని చేయాలని, సీనియర్ నేతలకైనా ఇదే వర్తిస్తుందని లోకేశ్ స్పష్టం చేశారు. చంద్రబాబును ఆదర్శంగా తీసుకుని ప్రతి నాయకుడు పనిచేయాలని సూచించారు. 50 వేల మంది నేతలకు శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటివరకు 8300 మంది క్లస్టర్, బూత్ ఇంఛార్జ్?లకు శిక్షణ పూర్తైందని చెప్పారు. పనితీరు ఆధారంగానే నాయకులకు గుర్తింపని, ఇందులో సిఫార్సులు, పైరవీలకు తావులేదని లోకేశ్ స్పష్టం చేశారు. గ్రాస్‌రూట్ కేడర్‌కు పార్టీ కార్యక్రమాలను చేరువ చేసేందుకు ఏఐని వినియోగిస్తున్నట్లు చెప్పారు. అధునాతన టెక్నాలజీపై ప్రతి నాయకుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పార్టీ కేడర్ ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ కొనసాగింపునకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. తొలిదశలో అవకాశం రానివారికి మలివిడతలో అవకాశం కల్పిస్తామని లోకేశ్ పేర్కొన్నారు.

## మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఈరోజు పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి ఆమె రూ.75 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రూ.3 కోట్ల విలువైన స్త్రీ నిధి రుణాలను, పనిముట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనిత మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించడం శుభపరిణామమని, దీని ద్వారా సుమారు 28 వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కలుగుతుందని వివరించారు. "గొడ్డలి పార్టీ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది" అని అనిత అన్నారు. రాష్ట్రంలో గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు 'ఈగల్ టీమ్స్' ఏర్పాటు చేశామని, మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## విజయసాయి గ్రౌండ్ వర్క్ సీరియస్ గానే ఉందే

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమవుతున్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మరో కీలక ప్రకటన చేశారు. ఇప్పటివరకు ప్రజల ఎజెండాగా 15 అంశాలను ప్రకటించానని, ఈ నెల 8న తిరుపతిలో నిర్వహించనున్న తన నాలుగో ప్రెస్‌మీట్‌లో మరో ఐదు ప్రతిపాదనలను ప్రజల ముందుంచనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.కలియుగ దైవమైన తిరుమలేశ్వరుడి సన్నిధిలోని తిరుపతిని ఈ సమావేశానికి వేదికగా ఎంచుకున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. రాయలసీమ ఎదుర్కొంటున్న కరువు, ఎల్‌నినో ప్రభావం, ఉపాధి అవకాశాల కొరతతో జరుగుతున్న వలసలు వంటి అంశాలపై సమావేశంలో మాట్లాడనున్నట్లు పేర్కొన్నారు.అదే సమయంలో రాష్ట్ర రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయిస్తున్న రెండు కుటుంబాలపై కూడా తన విమర్శలను కొనసాగించనున్నట్లు ఆయన సంకేతాలిచ్చారు. రాయలసీమ అభివృద్ధి, ప్రాంతీయ సమస్యలు, రాష్ట్ర రాజకీయాల్లో కుటుంబాల ప్రభావం వంటి అంశాలను ప్రస్తావించనున్నట్లు తెలిపారు. గతంలోనూ రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు, ఉపాధి, యువతకు అవకాశాలపై ఆయన పలు వ్యాఖ్యలు చేశారు.మన సంస్కృతి, భారతీయతపై జరుగుతున్న దాడుల అంశాన్ని కూడా తిరుపతి సమావేశంలో ప్రస్తావిస్తానని విజయసాయిరెడ్డి చెప్పారు. రాష్ట్రంలోనే ఒక వర్గం మైనార్టీగా మారిపోయే పరిస్థితి రాకుండా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, దీనికి సంబంధించి మరో ఐదు ప్రతిపాదనలను ప్రజల ముందు ఉంచుతానన్నారు. అయితే ఆ ఐదు ప్రతిపాదనలు ఏమిటన్నది ఆయన ఇంకా వెల్లడించలేదు. విజయసాయిరెడ్డి కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రక్రియను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. విజయదశమి తర్వాత పార్టీని ప్రారంభించే దిశగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని గతంలో వెల్లడించారు. పార్టీ విధానాల్లో ప్రజల ఆదాయాన్ని పెంచడం, నిత్యావసరాల ధరలను తగ్గించడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, విద్యుత్-విద్య-ఉద్యోగాలకు ప్రాధాన్యం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. యువతకు రాజకీయాల్లో పెద్దపీట వేస్తామని కూడా ప్రకటించారు.ఇప్పటివరకు విజయసాయిరెడ్డి విజయవాడ, అనంతపురం, విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో తన రాజకీయ కార్యాచరణకు సంబంధించిన అంశాలను వెల్లడించారు. రాయలసీమ తర్వాత ఉత్తరాంధ్రకు కూడా ప్రాంతీయ అభివృద్ధి, నీటి సమస్యలు, వలసలు, పరిశ్రమలు వంటి అంశాలపై ఆయన ప్రత్యేక ప్రతిపాదనలు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తిరుపతిలో జరగనున్న నాలుగో ప్రెస్‌మీట్‌లో విజయసాయిరెడ్డి ప్రకటించబోయే ఐదు కొత్త

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

**యర్రగొండపాలెం, (మీవార్త విలేకరి ) అక్టోబర్ 8** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, పూర్తయిన నిర్మాణాలను యర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు.
రూ.47.60 లక్షల నిధులతో నిర్మించిన స్వర్ణ గ్రామ కార్యాలయం ప్రారంభోత్సవం
తో పాటు రూ.23.80 లక్షల నిధులతో నిర్మించిన రైతు సేవా కేంద్రం ప్రారంభించారు. పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.
రూ.28.30 లక్షల నిధులతో నిర్మించిన ఆయుష్మాన్ భారత్ -- హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్



ప్రారంభోత్సవం పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా రూ.7.80 కోట్ల వ్యయంతో చిలకచర్ల గూడెం నుండి పలుకుమడుగు గ్రామం వరకు నిర్మించనున్న నూతన తారు రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, రహదారులు, ఆరోగ్య సేవలు మరియు పరిపాలనా సౌకర్యాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల అధికారులు, మండల టిడిపి అధ్యక్షులు షేక్ మాబు, దోర్నాల మండల సీనియర్ నాయకులు, ఎగువ చెర్లోపల్లి గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ?చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను తక్షణమే తొలగించాలి

**రాజోలు, అక్టోబర్ 6 ( తెలుగు రాష్ట్రం )** అఖిలపక్షాల నాయకుల డిమాండ్ మంగళవారం మామిడికుదురు మండల -అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు అంబేద్కర్ యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో " భారతదేశంలో ఎన్నికల సాధికారత - ఎలక్షన్ కమిషన్ తీరు తెన్నులపై " జరిగిన అఖిలపక్షాల సమావేశానికి సామాజిక కార్యకర్తలు నీతి పూడి చంద్రరావు, భూపతి వెంకటపతి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ?రాజ్యాంగబద్ధమైన ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూ, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్న కేంద్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుంచి తక్షణమే తొలగించాలని వామపక్ష, హక్కుల, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికే తీవ్ర ప్రమాదకరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. మిగిలిన ఇద్దరు ఎన్నికల కమిషనర్ల సూచనలను, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా 'సర్' (ూ×=) పేరుతో దాదాపు 13 కోట్ల ఓట్లను తొలగించారని మండిపడ్డారు. సర్ ప్రక్రియ నేరుగా రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య విలువలను, ప్రజాస్వామ్య వ్యవస్థలను కూల్చే విధంగా ఉందని అఖిలపక్షాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అధికార పక్షం ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్నా, ఎన్నికల సంఘం చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని, విపక్షాల అభ్యంతరాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగ సంస్థ అధికార పక్షానికి అనుకూలంగా పనిచేస్తూ తన విశ్వసనీయతను కోల్పోయిందని, జ్ఞానేశ్ కుమార్ ను తొలగిస్తే తప్ప ప్రజాస్వామ్యం మనుగడ సాగించలేదని స్పష్టం చేశారు. ఏకపక్ష నిర్ణయాలతో ఓటర్ల హక్కులను కాలరాసిన జ్ఞానేశ్ కుమార్ పై



చట్టపరమైన చర్యలు తీసుకుని, కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సర్' పేరుతో జరిగిన ఓట్ల తొలగింపుపై స్వతంత్ర దర్యాప్తు సంస్థచే సమగ్ర విచారణ జరిపించాలి డిమాండ్ చేశారు 2023లో తీసుకువచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ల నియామక చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి. ఎలక్షన్ కమిషనర్ల ఎంపిక కమిటీ నుంచి కేంద్ర క్యాబినెట్ మంత్రిని తొలగించి, ఆ స్థానంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి (జజీ×) ప్రాతినిధ్యం కల్పించాలి. ఓట్ల అక్రమాల ద్వారా, ఓట్ చోరీ ఆధారంగా జరిగిన అన్ని ఎన్నికలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంక్షేమ సంఘం నాయకులు కలిగితి పల్లంరాజు, బత్తుల జనార్ధన్ రావు, బొంతు మణి రాజు, నీతిపూడి మహేష్, కోట రామచంద్రరావు, నెల్లి దుర్గాప్రసాద్, బత్తుల శేఖర్, వల్లూరి వెంకట్,మానవ హక్కుల వేదిక నాయకులు ఎ.రవి, ముత్యాల శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, వైసిపి పార్టీ నాయకులు ఉచ్చుల విష్ణుమూర్తి, కొమ్ముల రాము, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాచవరపు శ్రీమన్నారాయణ, పారా సంస్థ డైరెక్టర్ థామస్ పల్లితానం, రాజోలు నియోజకవర్గ ఎస్సీ వెల్ఫేర్ సంఘం ప్రెసిడెంట్ పొ లమూరు శ్యాంబాబు, బీఎస్పీ పార్టీ నాయకులు తాడి రాంబాబు,దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ, పిడిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ది పార్టీ శివప్రసాద్, రిటైర్ టీచర్ శెట్టి బత్తుల ఎలిజబెత్ రాణి, బావ ప్రకటనా వేదిక నాయకులు బడుగు సాయిబాబా, జనపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మరిడమ్మ తల్లి అమ్మవారి మాలధారణ వస్త్రాలు విడుదల

**పెద్దాపురం అక్టోబర్ 8 న్యూస్ (మీ వార్త ప్రతినిధి)** పెద్దాపురం శ్రీ మరిడమ్మ తల్లి అమ్మవారి మాలధారణ కార్యక్రమానికి సంబంధించిన నూతన వస్త్రాలను కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ మరియు కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు గురువారం కాకినాడలోని కాకినాడ ఎంపీ కార్యాలయంలో విడుదల చేశారు.ఆలయ నిర్వహణాధికారిణి శ్రీమతి కే. విజయలక్ష్మి మరియు వేద పండితుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా నిలిచిపోయిన శ్రీ మరిడమ్మ తల్లి అమ్మవారి మాలధారణ సంప్రదాయాన్ని భక్తుల కోరిక మేరకు పునరుద్ధరించి, పూర్వ వైభవం తీసుకురావడానికి ఆలయ దేవాదాయ ధర్మాదాయ శాఖ చర్యలు చేపట్టిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వహణాధికారిణి కే. విజయలక్ష్మి మాట్లాడుతూ.. పెద్దాపురం శ్రీ మరిడమ్మ తల్లి అమ్మవారి మాలధారణ సంప్రదాయం కొన్ని సంవత్సరాలుగా నిలిచిపోయిందని తెలిపారు. భక్తుల కోరిక మేరకు 2026 అక్టోబర్ 11వ తేదీ నుంచి శరన్నవరాత్రుల



సందర్భంగా తొమ్మిది రోజుల పాటు అమ్మవారి మాలధారణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు.మాలధారణ చేసే భక్తులు తొమ్మిది రోజుల పాటు నియమ నిష్ఠలతో మాలను ధరించి, విజయదశమి మరుసటి రోజు మాల విరమణ చేయాల్సి ఉంటుందని తెలిపారు. అమ్మవారి మాలధారణ చేయదలచిన పెద్దాపురం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు ఆలయం వద్ద తమ పేర్లను రిజిస్టర్ చేయించుకోవాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ.. శ్రీ మరిడమ్మ తల్లి అమ్మవారి మాలధారణ సంప్రదాయాన్ని పునరుద్ధరించడం ఎంతో గొప్ప కార్యక్రమమని అన్నారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అనుగుణంగా చేపడుతున్న కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పెద్దాపురం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మరియు జనసేన నాయకులు నెక్కంటి సాయి ప్రసాద్,పన్నీర్ వెంకటేశ్వరరావు, వేద పండితులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది

**పెడన అక్టోబర్ 8(మీ వార్త ప్రతినిధి)** పల్లె పండుగ--3.0 కార్యక్రమంలో భాగంగా కృత్తివెన్ను మండలం మునిపెడ గ్రామంలో రూ.14.5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డుకు కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ , ఎమ్ పి వల్లభనేని బాలశౌరి , కృషితో ప్రధానమంత్రి మోడి ,ముఖ్యమంత్రి చంద్రబాబు ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలయికలో పల్లె గ్రామాలు అభివృద్ధి బాట పట్టాయని అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.
ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి, దశలవారీగా పూర్తి చేసేందుకు పల్లె పండుగ--3.0 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని కూటమి నాయకులు తెలిపారు. ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడేలా నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని, నిర్ణీత గడువులో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో మాజీనీటిసంఘం అధ్యక్షులు దాసరి ఆదినారాయణ, నీటి సంఘం అధ్యక్షులు తోట నాగబాబు,బిజెపి నాయకులు ఇల్లూరి సుబ్బారావు,తోట జయబాబు,కాకర బాలశౌరి,దాసరిపెద ఆదినారాయణ,గంటా బాలమురళి కృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# నీటి కష్టాల్లో గిరిజన హాస్టల్ విద్యార్థినీలు



**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 8 ( మీ వార్త ప్రతినిధి ):**ప్రభుత్వ కళాశాల సమీపంలోని గిరిజన బాలికల కళాశాల వసతి గృహం లో విద్యార్థులు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. హాస్టల్ లో బోరు బావి మరమ్మత్తు చెందడం వల్ల హాస్టల్ నుండి అరకిలో మీటరు దూరం నుండి బాకెట్లతో నీటిని మోసుకోవాల్సి వస్తుంది. వంటకు సరిపడే విధంగా ఒక ట్యాంకర్ తో మాత్రమే నీరు ఏర్పాటు చేసి విద్యార్థులు బాత్రూమ్, స్థానాలకు సరిపడా నీటిని ఏర్పాటు చేయడం లో అధికారులు అలసత్వం వహిస్తున్నారని పలువురు వాపోతున్నారు.

# నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలని ఐద్వా సంతకాలు సేకరణ



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,**రాష్ట్రవ్యాప్తంగా, నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలని ఐద్వా ఆధ్వర్యంలో ఐదు లక్షల సంతకాలు సేకరణలోభాగంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి, పాయకరావుపేటలోకాంప్లెక్స్ దగ్గర అంబేద్కర్ కాలనీనిర్వాసితుల దగ్గరకు వచ్చి వాళ్ల సమస్యలను తెలుసుకుని, మాట్లాడటం జరిగింది.రాష్ట్రంలో బియ్యం, పంచదార, వంటనూనె, కూరగాయలు, తదితర నిత్యావసర సరుకులు విపరీతంగా పెరిగిపోయాయని, వీటికి తోడు వంట గ్యాసు, డీజిల్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెరిగాయని, పల్లెల్లో పట్టణాల్లో పనులు తగ్గాయని, చాలీచాలని ఆదాయంతో పేద,మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సంవత్సరం దిగుబడి తగ్గిపోతుందని గ్రహించిన వ్యాపారస్తులు అక్రమ నిల్వతో పాటు, ధరలు అమాంతంగా పెంచేస్తున్నారు. రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల సరుకులు అందిస్తామన్న ప్రభుత్వా ప్రకటనలు ఇంకా అమలులోకి రాలేద నిఅన్నా రు.
ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ధరలు తగ్గించాలని , డిమాండ్ చేసారు .ఈ కార్యక్రమంలో చిన్నారి,బారతి, శిరీష, రమ్య, అంజమ్మ, నాగయ్య మ,లొవమ, తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశం హాస్పిటల్స్ లో డయాలసిస్ సౌకర్యం ప్రారంభం





**అమలాపురం, మీ వార్త ప్రతినిధి,అక్టోబర్ 8** అమలా పురంలో మహిపాలవీధి,పాత అమెరికన్ హాస్పిటల్ లో వున్న"ఆకాశం హాస్పిటల్స్" లో నూతనం గా డయాలసిస్ సౌకర్యం ప్రారశీభించారు.మూత్రపిండాలసమస్యలు వున్నవారికీ తరచుగా డయాలసిస్ వారానికి ఒకటి నుండి నాలుగు సార్లు చేయ వలసిన అవసరం ఉంటుంది.ఈ ప్రాంత ప్రజలు ఈ సౌకర్యం వినియోగించు కోవాలని హాస్పిటల్ వారు తెలిపారు.అనుభవజ్నులైన డాక్టర్లు, టెక్నీషియన్ లు ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ జరుగుతుంది.పాము కాటు, విషం తీసుకున్న వారికీ ఇతరవసరాలు వున్నవారికి కూడా డయా లసిస్ సేవలు లభించును.ఆరోగ్య శ్రీ పథకంలో కూడా జరుగును.

# మానసిక వికలాంగులకు ఆదిత్య ఫార్మసీ ప్రిన్సిపాల్ డా. రవిశంకర్ మందులు దుస్తులు పంపిణీ





**పెద్దాపురం అక్టోబర్ 8 న్యూస్ (మీ వార్త ప్రతినిధి)** పెద్దాపురం మండలంలో గల శాంతి వర్ధన మానసిక వికలాంగుల రెసిడెన్షియల్ స్కూల్ ను ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి ప్రిన్సిపాల్ డా. కె. రవి శంకర్ సందర్శించారు, పిల్లలకు బలాన్ని, రోగ నిరోధక శక్తిని పెంచే విధంగా వివిధ రకాల మందులు అందజేశారు. దుస్తులు మరియు అల్పాహారాన్ని అందజేశారు. వారి తో కొంత సమయాన్ని గడిపి , సంధి వర్ధన మానసిక వికలాంగుల రెసిడెన్షియల్ స్కూల్ ఇంచార్జి ని సంబంధిత ప్రతినిధులను కలిసి వారికి గల సామాజీలను అడిగి తెలుసుకుని పిల్లలకు మరియు స్కూల్ కు గల అవసరాల దృశ్య ఎల్లప్పుడూ తన వంతు సహాయాన్ని అందజేస్తాం అని భరోసా ఇచ్చారు. సంస్థ ప్రతినిధులు డా. రవిశంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఓటు బచావో -- దేశ్ బచావో

## ఓటు దొంగతనంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే లాఠీచార్జ్ చేస్తారా?

శౌంఠి నాగరాజు



**పెడన అక్టోబర్ 8 (మీ వార్త ప్రతినిధి)** ఓటు బచావో - దేశ్ బచావో నినాదంతో అక్టోబర్ 10 న వైయస్ షర్మిల రెడ్డి గారి నాయకత్వంలో చలో రాజ్ భవన్ - శౌంఠి నాగరాజు,ఈరోజు పెడన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పెడన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓ బి సి కాంగ్రెస్ చైర్మన్ శౌంఠి నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు."ఓటు బచావో... దేశ్ బచావో"లి అంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటాన్ని ప్రతి ఒక్కరూ బలపరచాలని పిలుపునిచ్చారు.దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ ఎప్పటి నుంచో ఓటర్ల జాబితాలో జరుగుతున్న అవకతవకలపై ప్రశ్నిస్తున్నారు. ఆధారాలతో సహా కొన్ని అంశాలను ప్రజల ముందుకు తీసుకొచ్చారు. అయినా ఎన్నికల సంఘం సరైన సమాధానం చెప్పకుండా తప్పించుకోవడం ఎందుకని శౌంఠి నాగరాజు ప్రశ్నించారు."ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతిపక్షానికి లేదా? ఓట్ల విషయంలో అనుమానాలు వస్తే వాటికి సమాధానం చెప్పాల్సింది పోయి ప్రశ్నిస్తున్న నాయకులపై పోలీసులతో దాడులు చేయించడం ఏంటి?"లి అని ఆయన నిలదీశారు.రాహుల్ గాంధీ , ప్రతిపక్ష ఎంపీలు ఎన్నికల వ్యవస్థపై ప్రశ్నించేందుకు వెళ్లిన సమయంలో పోలీసుల చర్యను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు."రాహుల్ గాంధీ దేశంలోనే ప్రతిపక్ష నాయకుడు. ఆయన ప్రశ్నిస్తే సమాధానం చెప్పాలి. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతును లాఠీలతో ఆపలేరు. పోలీసులను అడ్డం పెట్టుకుని ఉద్యమాలను అణచివేయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు"లి అని శౌంఠి నాగరాజు అన్నారు.ఎన్నికల ప్రక్రియపై దేశ ప్రజలకు అనుమానాలు వస్తున్నప్పుడు వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదేనని అన్నారు.ఓటు అనేది ఒక సామాన్యుడి చేతిలో ఉన్న అత్యంత శక్తివంతమైన హక్కు. ఆ ఓటు విషయంలో చిన్న అనుమానం వచ్చినా ప్రజలకు నిజం తెలియాలి. ఎవరి ఒత్తిడికీ ఎన్నికల వ్యవస్థ తలవంచకూడదు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, పారదర్శకంగా పనిచేయాలి" అని అన్నారు.జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి ఎన్నికల వ్యవస్థపై కాంగ్రెస్ పార్టీ లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని, ఈ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్య ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని శౌంఠి నాగరాజు డిమాండ్ చేశారు.ఓటు విషయంలో ప్రజలకు నమ్మకం కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. ప్రజల్లో నమ్మకం పోయే పరిస్థితి రాకుండా వెంటనే సమాధానాలు చెప్పాలి. లేదంటే ఈ ఉద్యమం మరింత పెద్దదవుతుంది"లి అని హెచ్చరించారు.పెడనలో స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా శౌంఠి నాగరాజు కీలక ప్రకటన చేశారు.పెడన నియోజకవర్గంలో రాబోయే స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే పూర్తి స్థాయిలో కసరత్తు ప్రారంభించింది. పెడన మున్సిపాలిటీలోని 28 వార్డులకు 28 మంది వార్డు కౌన్సిలర్ అభ్యర్థులపై ఇప్పటికే ప్రాథమికంగా కసరత్తు పూర్తి చేశాం. ప్రతి వార్డులో పార్టీ బలోపేతం, ప్రజలతో నిరంతర సంబంధాలు, స్థానిక సమస్యలపై పోరాటం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం." "రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా నిలుస్తుంది. పెడన రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ 'కింగ్‌మేకర్'గా కీలక పాత్ర పోషిస్తుంది. ప్రజల సమస్యలపై నిలబడే నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. ఆ నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీ తప్పకుండా నిలబెట్టుకుంటుంది"లి అని శౌంఠి నాగరాజు ధీమా వ్యక్తం చేశారు.అక్టోబర్ 10న ఛలో రాజ్‌భవన్ ఈ పోరాటం ఢిల్లీలో ఆగదని, ఆంధ్రప్రదేశ్‌లో కూడా మరింత ఉధృతం చేస్తామని శౌంఠి నాగరాజు స్పష్టం చేశారు.పి సి సి అధ్యక్షురాలు శ్రీమతి వై.ఎస్. షర్మిలా రెడ్డి గారి నాయకత్వంలో అక్టోబర్ 10న "ఛలో రాజ్‌భవన్" కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి పెడన నియోజకవర్గంతో పాటు కృష్ణాజిల్లా నలుమూలల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనుకునే ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు."ఇది కాంగ్రెస్ పార్టీ కోసం చేసే పోరాటం కాదు... మన ఓటు కోసం చేసే పోరాటం. రేపు మన ఓటు ఉండాలంటే ఈరోజే ప్రశ్నించాలి. ఓటు హక్కును కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగం కావాలి." "బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే భయపెడతాం, కేసులు పెడతాం, పోలీసులతో అణచివేస్తాం అనుకుంటే అది సాధ్యం కాదు. కాంగ్రెస్ పార్టీ భయపడే పార్టీ కాదు. ప్రజల కోసం, ప్రజాస్వామ్యం కోసం ఎంత దూరమైనా పోరాడుతుంది." అక్టోబర్ 10న ఛలో రాజ్‌భవన్‌ను విజయవంతం చేద్దాం.ఓటు బచావో!దేశ్ బచావో!ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం! శౌంఠి నాగరాజు.పెడన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓ బి సి కాంగ్రెస్ చైర్మన్

# బడుగువానిలంకలో ఘనంగా అంగన్వాడి ఉత్సవం.



**ఆలమూరు, అక్టోబర్ 8(మీ వార్త ప్రతినిధి )** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా మండలంలోని బడుగువానిలంక అంగన్వాడి కేంద్రాల్లో గురువారం ఘనంగా అంగన్వాడి ఉత్సవం నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ గజలక్ష్మి సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏజీపీ బూసి విద్యా ప్రసన్న, సూపర్వైజర్ బి. వరలక్ష్మి దేవి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా లిఏజీపీ బూసి విద్యా ప్రసన్నలి మాట్లాడుతూ... ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారుల సంక్షేమం కోసం అనేక పథకాలు, పౌష్టికాహారాన్ని అందిస్తోందని, వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజంలో మహిళలు, పిల్లల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, అంగన్వాడి కార్యకర్తలు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే సూపర్వైజర్ బి.వరలక్ష్మి దేవి గర్భవతులు, బాలింతలు, చిన్నారుల తల్లులకు పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను వివరించారు. మూడు సంవత్సరాలు పూర్తైన చిన్నారులను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని, కాన్వెంట్లకు పంపకుండా అంగన్వాడి ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆటలు, పాటల ద్వారా పిల్లలలో సమగ్ర శారీరక, మానసిక వికాసం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అంగన్వాడి ద్వారా సరఫరా అయ్యే నాణ్యమైన పౌష్టికాహారాన్ని పిల్లలకు, గర్భిణులకు క్రమం తప్పకుండా అందించాలని కోరారు.అనంతరం గ్రామ కూటమి నాయకుల సహకారంతో గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయ పద్ధతిలో సామూహిక శ్రీమంతాలు వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాలూరి గోవిందు, పడాల అమ్మిరాజు, మందపల్లి సోమశేఖర్, అన్నదేవుల చిన్నబాబు, దూలం రాంబాబు, పడాల వెంకన్న, ముప్పిరి వెరియ్య,పంచాయతీ కార్యదర్శి రాకేష్ కుమార్, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు మరియు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ అయోడిన్ లోప రుగ్మతల నియంత్రణ సర్వే



**మచిలీపట్నం అక్టోబర్ 8(మీ వార్త ప్రతినిధి)** మచిలీపట్నం: జాతీయ అయోడిన్ లోప రుగ్మతల నియంత్రణ కార్యక్రమం లో భాగంగా జిల్లాలో ఎంపిక చేసిన 30 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అయోడిన్ లోప రుగ్మతలపై ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నారు.ఈ సర్వేలో భాగంగా ప్రతి గ్రామంలో 6 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల 90 మంది చిన్నారులను ఎంపిక చేసి గాయిటర్ (థైరాయిడ్ గ్రంథి వాపు) పరీక్షలు నిర్వహిస్తున్నారు. అలాగే ఆయా కుటుంబాల్లో ఉపయోగిస్తున్న వంట ఉప్పు నమూనాలను సేకరిస్తున్నారు. చిన్నారుల నుంచి మూత్ర నమూనాలను కూడా సేకరించి పరీక్షల కోసం పంపిస్తున్నారు. సేకరించిన ఉప్పు, మూత్ర నమూనాలను విజయవాడలోని స్టేట్ ఐడీడీ ల్యాబొరేటరీకి పంపించి, ప్రజలు ఉపయోగిస్తున్న ఉప్పులో అయోడిన్ స్థాయిని, శరీరంలో అయోడిన్ వినియోగానికి సంబంధించిన వివరాలను శాస్త్రీయంగా అంచనా వేయనున్నారు.ఈ సందర్భంగా బలరామునిపేట, నారాయణపురం యూపీహెచ్‌సీ పరిధిలో నిర్వహించిన సర్వే కార్యక్రమంలో కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. లోక్నాథ్ దయాకర్ పాల్గొని చిన్నారులను కలిసి అయోడిన్ లోప రుగ్మతలపై అవగాహన కల్పించారు. అయోడిన్ లోపం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను నివారించేందుకు ప్రతి కుటుంబం తప్పనిసరిగా అయోడిన్ కలిగిన ఉప్పును ఉపయోగించాలని సూచించారు.అయోడైజ్డ్ ఉప్పును గుర్తించేందుకు ఉప్పు ప్యాకెట్‌పై ఉండే స్మైలింగ్ సన్ లోగోను పరిశీలించాలని, సరైన అయోడిన్ కలిగిన ఉప్పును మాత్రమే వంటకు ఉపయోగించాలని పిల్లలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా యన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డా. హిమబిందు, మెడికల్ ఆఫీసర్ డా. వీరేంద్రనాథ్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు నారాయణపురం యూపీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని అరెస్ట్ చేయ్యడం అప్రజాస్వామికం --- మండిపడ్డ చిలకపాటి

**రాజోలు, అక్టోబర్ 8 (తెలుగు రాష్ట్రం)** కాంగ్రెస్ పార్టీ అధినేత,పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయ్యడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చిలకపాటి శ్రీధర్ మండిపడ్డారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు పట్టణంలో గురువారం చిలకపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం పాల్పడుతున్న అక్రమాలను నిరసిస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో శాంతియుతంగా ఆందోళన చేబడుతున్న రాహుల్ గాంధీతో పాటుగా కొంతమంది పార్లమెంటు సభ్యులను నిర్బంధించి అరెస్టు చేయ్యడం రాజ్యాంగ హక్కులను హరించడమేనన్నారు. పౌరుల ఓటు చోరీ చేసిన భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్, ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే వారి పదవులకు రాజీనామా చేయ్యాలని చిలకపాటి శ్రీధర్ డిమాండ్ చేశారు. సర్ పేరుతో పౌరుల ఓటు హక్కును చోరీ చేయ్యాలను కోవడం దుర్మార్గమని చిలకపాటి ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలను కేంద్రప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని శ్రీధర్ చిలకపాటి కేంద్ర ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు. చోరీ అవ్వుతున్న పౌరుల ఓటు హక్కును కాపాడటానికి పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీకి దేశ ప్రజలందరూ మద్దత్తుగా నిలవాలని ఈ సందర్భంగా చిలకపాటి శ్రీధర్ పిలుపునిచ్చారు.



## అనన్య డెంటల్ క్లినిక్ కు ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ అనుమతులు



**సామర్లకోట 28 న్యూస్ (మీ వార్త ప్రతినిధి)** సామర్లకోట రత్నం రాజు హాస్పిటల్ ఆవరణలోని అనన్య డెంటల్ క్లినిక్ కు ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ సేవలు అందించేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది.ఈ సందర్భంగా అనన్య డెంటల్ క్లినిక్ నిర్వాహకులు గురువారం సామర్లకోట టీడీపీ పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్ మరియు గౌరవాధ్యక్షులు అడబాల కుమారస్వామి ఆధ్వర్యంలో అనన్య ఆసుపత్రి నిర్వాహకులు అచ్చంపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ పర్మిషన్ రావడంతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా దంత వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

## వైసిపి అనకాపల్లి జిల్లా పంచాయతీ రాజ్ ఉపాధ్యక్షుడిగా రాజేష్ ఖన్నా నియామకం




**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 8 :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా పంచాయతీ రాజ్ ఉపాధ్యక్షుడిగా పార్టీ సీనియర్ నాయకులు దేవవరపు రాజేష్ ఖన్నా నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఈ నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రాజేష్ ఖన్నా మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి, ఈ అవకాశాన్ని కల్పించిన పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు, పశ్చిమ గోదావరి రీజనల్ కో ఆర్డినేటర్ గుడివాడ అమర్ నాథ్, పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయకర్త కంబాల జోగులు, పెందుర్తి నియోజకవర్గం సమన్వయకర్త చిక్కాల రామారావులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తనకు శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, జిల్లాలో పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని రాజేష్ ఖన్నా తెలిపారు.

## గోపాలపట్నంలో ఘనంగా అంగన్వాడీ పోషణ ఉత్సవం



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 8 :** మండలంలోని గోపాలపట్నంలో గురువారం అంగన్వాడీ పోషణ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట నియోజకవర్గ, నక్కపల్లి ప్రాజెక్టు పరిధిలో "పోషక ఆహారంతో ఆరోగ్యకరమైన కుటుంబం" అనే అంశంపై అంగన్వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమం చేపట్టారు. గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం, అంగన్వాడీ కార్యకర్తలు అందిస్తున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పీఎంఎంవీవై, మిషనరీతో పాటు ఇతర కార్యక్రమాల గురించి కూడా ప్రజలకు వివరించారు. పోషకాహారం, అంగన్వాడీ సేవల ప్రాధాన్యంపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పోలవరం పంచాయతీ ఆవరణలో భూ రీ సర్వేపై అవగాహన సభ, ర్యాలీ

తహసీల్దార్ సాయిరాజు





**పోలవరం మీ వార్త అక్టోబర్ 8** పోలవరం మండల పంచాయతీ కార్యాలయ ఆవరణలో భూ రీ సర్వేపై అవగాహన సభ, ర్యాలీ నిర్వహించినట్లు తహసీల్దార్ సాయిరాజు తెలిపారు. రీ సర్వే ప్రక్రియ, భూ హక్కుల వివరాల నమోదు, భూ సమస్యల పరిష్కారం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రీ సర్వేలో ప్రజలు భాగస్వాములై, తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవాలని తహసీల్దార్ సూచించారు. భూ వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. రీ సర్వే ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రజలు రెవెన్యూ అధికారులకు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కల్పించేందుకే న్యాయ సదస్సులు

## జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి ఐ.ప్రవీణ్ కుమార్




**ఆలమూరు, అక్టోబర్ 8(మీ వార్త ప్రతినిధి )** గ్రామీణ ప్రాంత ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకే న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆలమూరు జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి ఐ.ప్రవీణ్ కుమార్ అన్నారు.నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆధ్వర్యంలో గురువారం న్యాయ సేవల పథకాలపై ప్రజలకు, కక్షిదారులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి ఐ. ప్రవీణ్ కుమార్, స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి ఎం. సన్నిధిరావు, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి ఎం. విజయ తాతల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది.ముందుగా కోర్టు సిబ్బంది, న్యాయవాదులతో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోర్టు ఆవరణలో కక్షిదారులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో న్యాయమూర్తులు మాట్లాడారు. కక్షిదారులు తమ మధ్య ఉన్న రాజీ పడదగ్గ కేసులను లోక్ అదాలత్, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. దీనివల్ల కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ తగ్గడమే కాకుండా, సమయం, డబ్బు ఆదా అవుతాయని పేర్కొన్నారు. అలాగే అర్హులైన పేదలు, బలహీన వర్గాల వారు లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సహాయాన్ని పొందవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలమూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.కె. షరీఫ్, సీనియర్ న్యాయవాదులు అబ్బులు నాయుడు,ఆదినారాయణ మూర్తి, అంగర సత్యనారాయణ, మహేశ్వరరావు, కోర్టు సిబ్బంది,పెద్ద సంఖ్యలో కక్షిదారులు పాల్గొన్నారు.బి

# నాలుగవ రోజు కొనసాగిన న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు



**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 8 ( మీ వార్త ప్రతినిధి ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయవాదుల సంఘం వారు జేఏసీ ఇచ్చిన పిలుపు లో భాగంగా జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించి, కోర్టు ఎదుట దీక్షలు నాలుగో రోజుకి చేరుకున్నాయ వింజమూరి కిరణ్ కిషోర్ ,మాధేపల్లి క్రాంతి కుమార్,కారంకి ప్రసాద్, బల్లే సాయి కుమారి దీక్ష లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి ఎస్ అర్ మూర్తి మాట్లాడుతూ. పక్క రాష్ట్రమైన తెలంగాణలో ఏవిధంగా న్యాయవాదులు చట్టం అమలవుతుందో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కూడా న్యాయవాదులు రక్షణాచట్టం ను తీసుకు రావాలి అని అక్టోబర్ 7 వ తేదిన రాష్ట్ర లా మినిస్టర్ అబ్దుల్ ఫరూక్ కలసి బార్ అసోసియేషన్ జంగారెడ్డిగూడెం అధ్యక్షులు ఏ వి వి భువనేశ్వరి మరియు జనరల్ సెక్రెటరీ మానికెళ్ళ సూరిబాబు తదితర న్యాయవాదులతో జంగారెడ్డిగూడెం బార్ నుండి వినతిపత్రం అందజేశామని దానికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలియజేశారు .తరువాత క్యాబినెట్ మీటింగ్ లో దీనికోసం చర్చిస్తామని బిల్ రెడీ చేస్తున్నాము అని తెలియజేస్తున్నట్లు మీడియాతో మూర్తి తెలిపారు . అనంతరం జాయింట్ సెక్రటరీ వింజమూరి కిరణ్ కిషోర్ మాట్లాడుతూ న్యాయ వాదుల రక్షణ చట్టం తీసుకురావడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి అలాగే యువ న్యాయవాదులకు ఎన్నికల హామీలు ఏదైతే 10 వేలు స్టేఫెండ్ ఇస్తానని ఏదైతే వాగ్దానం చేశారో దానిని అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కొవ్వూరు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ తక్కెళ్ళ చిట్టి బాబు దీక్షా శిబిరంలో న్యాయ వాదులకు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేకా ఈశ్వరయ్య, పొన్న లక్ష్మణరావు, ఎన్ వి బి ఎల్ ఆచారి, పీవీ కృష్ణారెడ్డి, నిమ్మగడ్డ రాంబాబు, ఎంజీఆర్ సోబ్బనా ఆనందరావు , మానికెళ్ళ సూరిబాబు, సిహెచ్ డివి కోటేశ్వరరావు, ఎరజర్ల సుగుణ కుమారి, కే వెంకటేశ్వరరావు, ఓగిరాల సువర్ణ, రత్నకుమార్, బొద్దు శ్రీనివాసరావు, సోలస రవి ధర్మరాజు పాశం ప్రతాప్, గర్సికూటి చిరంజీవి, రాంబాబు, మోదేపల్లి నాగులు, కొప్పర్తి ఆంజనేయులు, ఓగిరాల సర్వేశ్వరావు, హుస్సే శివశంకర్, జెల్లా లీలా కృష్ణ, బండారు లతాకుమారి, కట్టా రాజీవ్ కుమారీ, గెద్దా గాయత్రీ, తదితర న్యాయవాదులు పాల్గొని సీనియర్ న్యాయవాదుల సమక్షంలో దీక్షను నిమ్మరసం ఇచ్చి విరమింప జేశారు.

# చెత్తను వేరు చేద్దాం.. పల్లెలను స్వచ్ఛ తీరంగా మారుద్దాం





**ఎటపాక, అక్టోబర్ 8 మీ వార్త ప్రతినిధి:** పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజల ఆరోగ్యం ముడిపడి ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యర్థాల నిర్వహణ చేపట్టినప్పుడే పల్లెలు స్వచ్ఛ సుందరంగా మారుతాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) విజయదత్ పేర్కొన్నారు. గురువారం ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక సమీపంలోని నల్లకుంట గ్రామంలో ఉన్న 'చెత్త నుండి సంపద కేంద్రం' (ఎస్డబ్ల్యుపిసి) షెడ్ వద్ద మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బందికి ప్రత్యేక "ఎక్స్ పోజర్ విజిట్" క్షేత్రస్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సేకరించిన తడి వ్యర్థాల ద్వారా నాణ్యమైన సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని, పొడి చెత్త విభజన మరియు ప్లాస్టిక్ రీ-సైక్లింగ్ ప్రక్రియలను సిబ్బందికి ప్రత్యక్షంగా వివరించి అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీఓ విజయ దత్ మాట్లాడుతూ.. పల్లెల్లో పారిశుధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలు తమ ఇళ్ల వద్దనే 'బిన్-బ్యాగ్ విధానం' అలవాటు చేసుకునేలా చైతన్యపరచాలని సూచించారు. క్లాప్ మిత్రలు నిబద్ధతతో పనిచేస్తూ ప్రతిరోజూ ఉదయం ఇళ్ల వద్ద నుండి తడి, పొడి చెత్తను విధిగా వేర్వేరుగా సేకరించాలని ఆదేశించారు. అలాగే ప్లాస్టిక్, గాజు, ఇనుము వంటి పునర్వినియోగానికి పనికివచ్చే పొడి వ్యర్థాలను పరిసరాల్లో పారవేయకుండా నిల్వ చేసి, గ్రామంలో పర్యటించే 'స్వచ్ఛ రథం' వాహనానికి అందజేయాలని సూచించారు. తద్వారా వ్యర్థాలకు బదులుగా నిత్యావసర వస్తువులను పొందే అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ ఎం. శ్రీనివాస్, స్థానిక నల్లకుంట పంచాయతీ కార్యదర్శి అనిత, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఈవోపీఆర్డీ సిబ్బంది మరియు క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

# శక్తి పటాల నిర్వాహకులు నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి.

## బందరు డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు



**కృష్ణా జిల్లా అక్టోబర్ 8(మీ వార్త ప్రతినిధి)** కృష్ణా జిల్లా ఎస్పీ శ్రీ వి. విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మచిలీపట్నం సబ్ డివిజన్ పరిధిలో శక్తి పటాల నిర్వాహకులు, కమిటీ సభ్యులతో బందరు డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు ఈరోజు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రజలు ఆనందంగా ఉత్సవాలను జరుపుకునేలా సహకరించాలని కమిటీ సభ్యులకు తెలిపారు.శక్తి పటాలను అడ్డుపెట్టుకుని గొడవలు, ఘర్షణలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తే, వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖకు నిర్వాహకులు, కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో చిలకలపూడి సీఐ ఎస్.కె. నభి, ఆర్.పేట సీఐ కె. యేసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక వై జె అర్ డి ఎమ్ ఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఐ. టి సంస్థ క్యు స్పైడర్స్ ఎంపికలో ఐదుగురు సి ఎస్ ఈ విద్యార్థులు



**మచిలీపట్నం అక్టోబర్ 8(మీ వార్త ప్రతినిధి)** ప్రాంగణ ఎంపికలు స్థానిక వై జె అర్ డి ఎమ్ ఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఐ టి దిగ్గజ సంస్థ క్యు స్పైడర్స్ జరిపిన ప్రాంగణ ఎంపికలో ఐదుగురు సి ఎస్ ఈ విభాగానికి చెందిన ఆఖరి సంవత్సరపు విద్యార్థులు ఎంపికయ్యారు .చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ వీరమాచినేని కిరణ్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు టి .రవికుమర్ వైస్ ప్రిన్సిపల్ డాక్టరు నాగజ్యోతి, వివిద విభాగాధిపతులు మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టరు జె ఉదయ్ భాస్కర్ అభ్యర్థులను అభినందించారు.

# మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి.

## ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**కృత్తివెన్ను అక్టోబర్ 8(మీ వార్త ప్రతినిధి)** కృత్తివెన్ను మండలం చిన్నగొల్లపాలెం పంచాయతీ పరిధిలోని ఏటిపోరు గ్రామంలో మత్స్యకారులకు 70 బోట్ లైసెన్స్ పత్రాలను పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి సాధించి, జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకునేలా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో మహిళా న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు...

## అక్టోబర్ 9 వరకు విధులు బహిష్కరణకు పిలుపు..




**మచిలీపట్నం, అక్టోబర్ 8 (మీ వార్త ప్రతినిధి)** ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న" అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్" తక్షణమే అమలు తీసుకురావాలని జూనియర్ న్యాయవాదులకి హామీగా ఇచ్చిన 10,000 రూపాయలు వెంటనే చెల్లించాలని కోరుతూ మచిలీపట్నం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కోర్టు ముందు మహిళా న్యాయవాదులు రిలే నిరాహారదీక్ష శిబిరం లో విధులు బహిష్కరణకు పిలుపునిచ్చి ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని నిర్ణయించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుంగల హరిబాబు, కార్యదర్శి సర్వ లలిత కుమారి తో న్యాయవాద పరిషత్ అధ్యక్షులు కొట్టే రఘురాం, వడ్డే జితేంద్ర, మహిళా న్యాయవాదులకు మద్దతుకు పిలుపునిచ్చారు. మహిళా న్యాయవాదులు పి రూపా రాణి, జగతి, రెహానా, శంషాద్, మణి పాల్గొన్నారు.

# టీడీపీ కి రాజీనామా చేసిన గోలి రామకృష్ణ రెడ్డి



**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 8 ( మీ వార్త ప్రతినిధి )** స్థానిక ఎన్నికల సమయంలో అధికార పార్టీ టీడీపీ కి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.. పార్టీ లో సరియైన ప్రాధాన్యత లేకపోవడం తో పేరంపేట గ్రామ టీడీపీ అధ్యక్షులు గోలీ రామకృష్ణారెడ్డి తో పాటు వెయ్యి కుటుంబాలు టిడిపి కి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని మండల పార్టీ అధ్యక్షులు కుక్కల మాధవ కు అందజేశారు.

# తాడేపల్లిగూడెంలో మానవత ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 07 (మీ వార్త ప్రతినిధి)** ఎల్ నినో ప్రభావం వల్ల ఈ వర్షాకాలంలో కూడా వేసవి లాంటి వాతావరణం నెలకొనడంతో, రోడ్డుపై తిరిగే ప్రజలు దాహంతో ఇబ్బంది పడుతున్నారని గ్రహించి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చలివేంద్రాన్ని ప్రారంభించింది. స్థానిక ఎన్టీఆర్ చౌక్ బస్ స్టాప్ సమీపంలోని గాయత్రి వాచ్ ఊ ఆప్టికల్స్ ప్రాంగణంలో మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సంస్థ చైర్ పర్సన్ పైడికొండల సింధు, అధ్యక్షులు కర్రీ రాజారావు, జినపనేని రాజేంద్రకుమార్, కోట రాంబాబు, చేకూరి బంగారాజు, బురిడీ సతీష్, బొద్దు అరుణ, వాసభక్తుల మోహన్, డిపి నాయుడు, విజయ కుమారి, బత్తుల ప్రసాద్, ఎస్ వి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే గ్రామాభివృద్ధి

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**పెంటపాడు అక్టోబర్ 8 (మీ వార్త ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, గ్రామీణాభివృద్ధిశాఖా మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పల్లెలను స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దెందుకు చేస్తున్న కృషికి ఆయన ఆశయాలను కొనసాగించేందుకు గ్రామాల అభివృద్ధిలో ప్రజలు సహకరించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.పేదల సేవలో పల్లె పండుగ 2.0 లో భాగంగా గురువారం పెంటపాడు మండలం బోడపాడు లో రూ.1.50 లక్షలతో, రహదారులకు శంకుస్థాపనలు, రూ. 80 లక్షలతో నిర్మించిన ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థానం కళ్యాణ మండపం ను ఎమ్మెల్యే ప్రారంభించారు.రావిపాడులో రూ.90.80 లక్షలతో జలజీవన్ మిషన్ పథకంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ప్రభుత్వానికి సహకరించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలన్నారు. గత ప్రభుత్వం పథకాల పేరిట ఒక రూపాయి ఇచ్చి కోట్లు దోచుకుందన్నారు. జగన్ సర్పంచ్ లను పట్టించుకోకుండా వాలంటీర్లకు పెత్తనం ఇచ్చి రోడ్లను నిర్వీర్యం చేశారని విమర్శించారు. కూటమి





పర్వతం రాగానే అభివృద్ధిపై దృష్టి సారించి గుంతల మయమైన రోడ్లను నూతన రథాలుగా మార్చారన్నారు. గ్రామాల అభివృద్ధిలో రాజకీయ నాయకుడిదే కీలక పాత్ర అన్నారు. చింతపల్లి నుంచి మీనవల్లూరు వరకు, బోడపాడు నుంచి రావిపాడు వరకు రోడ్లను నిర్మించి తీరుతామని హామీ ఇచ్చారు. రైతులను ఆదుకునేందుకు సొసైటీ త్రిసభ్య కమిటీలు చొరవ చూపాలన్నారు. ధాన్యం తోలిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయబడుతుందని తెలిపారు. బోడపాడు గ్రామ అభివృద్ధిలో మట్టా సత్యనారాయణ కృషి అభినందనీయం అన్నారు. రావిపాడు లో శివ,మల్లేష్,ఫణి సంత డబ్బులు వెచ్చించి రోడ్లు నిర్మించిన రోజులు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఈతకోట తాతాజీ, మాజీ ఎంపీపీ కట్టుపోయిన వెంకటలక్ష్మి కృష్ణ ప్రసాద్, తహసీల్దార్ వై రవికుమార్, ఎంపీడీవో ఎం.వెంకటేశు, కూటమి నాయకులు పుల్లా బాబీ,పసల కొండా,చాపల రమేష్, కసిరెడ్డి మధులత,మట్టా వెంకట సత్యనారాయణ, కాజులూరి దుర్గా మల్లేష్, ములగాల శివకేశవ, కొనకల్ల హరినాథ్, దాసరి శ్రీనివాస్,మునగాల ఫణీంద్ర, ద్వారబంధం సురేష్, సరస్వతుల హనుమంతరావు, మట్టా అంజిబాబు, రాంబరికెల శ్రీనివాస్, బక్కబిల్లి శ్రీనివాస్, పిన్నింటి శివకృష్ణ కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రాల ఐదు దశాబ్దాల ప్రస్థానం ఘనంగా వేడుకలు

**అల్లవరం, అక్టోబర్ 8 ( మీ వార్త విలేఖరి ):** గ్రామీణ శిశు, మాతా సంరక్షణకు మూలస్తంభాలుగా నిలిచిన అంగన్వాడీ కేంద్రాలు దిగ్విజయంగా ఐదు దశాబ్దాలు పూర్తి చేసుకొని, ఆరో దశాబ్దంలోకి అడుగుపెడుతున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ఘనంగా విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మరియు శిశు సంక్షేమ శాఖ సూచనల మేరకు అల్లవరం మండల గోడిలంక అంబెడ్కర్ నగర్ నందు అంగన్వాడీ సెంటర్ 56. మరియు శెట్టిబలిజ పాలెంలో అంగన్వాడీ సెంటర్లు 58 నందు డి . మాధురి మరియు వై వి వి కె లక్ష్మి ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ?ఈ వేడుకల్లో భాగంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు సమక్షంలో రెండు సెంటర్లు నందు అంగన్వాడీ టీచర్స్ మరియు సహాయక రాలులకు దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ?ఈ కార్యక్రమంలో అంగన్వాడీ.సూపర్వైజర్లు లీలా కుమారి, ముఖ్య





అతిథిగా పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గత ఐదు దశాబ్దాలుగా అందుతున్న సేవలను కొనియాడారు. గర్భిణులు మరియు బాలింతలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పోషకాహార విజయం ఎంత ముఖ్యమో వివరించారు. గర్భిణీ స్త్రీలు తమ ఆహారంలో పౌష్టికాహారాన్ని ఎందుకు భాగం చేసుకోవాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సమగ్రంగా అవగాహన కల్పించారు. ?ఈ చారిత్రక వేడుకలను విజయవంతం చేయడంలో అంగన్వాడీ టీచర్స్ మరియు సహాయకరాలు లు అందరూ క్రియాశీలకంగా పాల్గొని, కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో వై వి వి కె లక్ష్మీ, సహాయకురాలు మంగాయమ్మ మరియు డి మాధురి, సువర్ణ లత తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ భీమవరం
# నియోజక వర్గం అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## నందమూరుగరువు, వీరవాసరం, వడ్డిగూడెం, తలతాడితిప్ప, మత్స్యపురి, మెంటేపూడి, బాలేపల్లి, మత్స్యపురిపాలెం గ్రామంలో సిసి రోడ్లు, బిటి సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేసి పలు రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం అక్టోబర్ 8 మీ వార్త జిల్లా ప్రతినిధి.** వీరవాసరం అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరం మండలంలో పల్లె పండగ 3.0 లో భాగంగా గురువారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పలు రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. నందమూరుగరువు, వీరవాసరం, వడ్డిగూడెం, తలతాడితిప్ప, మత్స్యపురి, మెంటేపూడి, బాలేపల్లి, మత్స్యపురిపాలెం గ్రామంలో సిసి రోడ్లు, బిటి సిసి రోడ్లకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపనలు చేసి పలు రోడ్లను ప్రారంభించారు. భీమవరం నియోజకవర్గం అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా





మారిందని, నియోజకవర్గంలోని అన్ని గ్రామంలో పల్లె పండుగ కింద సీసీ రోడ్లు, బిటి రోడ్లను నిర్మించి ప్రారంభించుకుంటున్నామని అన్నారు. పల్లె పండుగ 3.0 ద్వారా గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని, మారుమూల గ్రామాలకు కూడా రోడ్లు వేస్తున్నామని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నామని అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామ లక్ష్మి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే కూటమి ప్రభుత్వ మంత్రమని, పల్లెల్లో నవోదయానికి నాంది పలుకుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పల్లె పండుగ-3 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందనున్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని అరెస్ట్ చేయ్యడం అప్రజాస్వామికం

## మండిపడ్డ చిలకపాటి

**రాజోలు, అక్టోబర్ 8** కాంగ్రెస్ పార్టీ అధినేత,పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయ్యడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చిలకపాటి శ్రీధర్ మండిపడ్డారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు పట్టణంలో గురువారం చిలకపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం పాల్పడుతున్న అక్రమాలను నిరసిస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో శాంతియుతంగా ఆందోళన చేబడుతున్న రాహుల్ గాంధీతో పాటుగా కొంతమంది పార్లమెంటు సభ్యులను నిర్బంధించి అరెస్టు చేయ్యడం రాజ్యాంగ హక్కులను హరించడమేనన్నారు. పౌరుల ఓటు చోరీ చేసిన భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్, ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే వారి పదవులకు రాజీనామా చేయ్యాలని చిలకపాటి శ్రీధర్ డిమాండ్ చేశారు. సర్ పేరుతో పౌరుల ఓటు హక్కును చోరీ చేయ్యాలను కోవడం దుర్మార్గమని చిలకపాటి ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలను కేంద్రప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని శ్రీధర్ చిలకపాటి కేంద్ర ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు. చోరీ అవ్వుతున్న పౌరుల ఓటు హక్కును కాపాడటానికి పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీకి దేశ ప్రజలందరూ మద్దత్తుగా నిలవాలని ఈ సందర్భంగా చిలకపాటి శ్రీధర్ పిలుపునిచ్చారు.



# సిరిపురం లో పల్లెపండుగ 3.0 లో భాగంగా సి సి రోడ్లకు శంకుస్థాపన.

## పత్తిపాడు నియోజకవర్గం.



**ఏలేశ్వరం;అక్టోబర్ 08(మీ వార్త విలేకరి)** మండలంలోని సిరిపురం గ్రామంలో, స్థానిక ఉలవ గరువు కాలనీలో, పల్లె పండుగ 3.0 లో భాగంగా, ఈరోజు సి సి రోడ్లకు కూటమి నాయకులు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జన సేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ పాల్గొని మాట్లాడుతూ మోడీ, చంద్రబాబు, పవన్ నాయకత్వంలో , పల్లెల్లో రోడ్లకు మహర్దశ పడుతోందని అన్నారు. దశల వారీగా అన్ని గ్రామాల్లో రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో, లింగంపర్తి సొసైటీ చైర్మన్ పెంటకోట మోహన్ మాట్లాడుతూ, కూటమి నాయకులు,కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు,బిజెపి సీనియర్ నాయకులు కొల్లా శ్రీనివాస్, జన సేన నాయకులు అచ్చే వీరబాబు, వజ్రంగి శ్రీను, బచ్చల శివ,సంగన ప్రభుజీ, ధనేకుల అదృష్ట దేవుడు,దొడ్డి శ్రీనివాస్, డి రామకృష్ణ, కె.జార్జి పాల్గొన్నారు.

# పినకోట పీహెచ్సీ ని సందర్శించిన గిరిజన మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు దీసరి దేముడమ్మ.



**అనంతగిరి,అక్టోబర్ 8 ( మీ వార్త )** అనంతగిరి మండలం పినకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గిరిజన మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు దీసరి దేముడమ్మ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ హేమంత్‌తో ఆమె భేటీ అయ్యారు.పినకోట పంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామాల ప్రజలకు వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.వైద్య సిబ్బంది పూర్తి సమయం అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.గ్రామాల్లో సీజనల్ వ్యాధులు,ఆరోగ్య పరిరక్షణపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. పీహెచ్సీ లో అన్ని రకాల అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని డాక్టర్ హేమంత్‌ను కోరారు.గ్రామీణ,గిరిజన ప్రజలకు అత్యవసర సమయంలో వైద్యం అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని దీసరి దేముడమ్మ సూచించారు.

# అప్పారావుపేట అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి పోషణ్ మహాన్



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 08 (మీ వార్త ప్రతినిధి)** అప్పారావుపేట అంగన్వాడీ కేంద్రంలో గురువారం అంగన్వాడీ ఉత్సవం వేడుకగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు గర్భిణీలను సత్కరించి చీర, సారె, గాజులు అందించారు. పౌష్టికాహారం తినడం వల్ల కలిగే ప్రయోజనాలను బాలింతలకు, గర్భిణీలకు, చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నార్నిరెడ్డి దొరబాబు, కొండపల్లి నగేష్, అడపా చంటీరావు, ఎం. రాజబాబు తదితరులు అంగన్వాడీ సిబ్బందిని సత్కరించారు.

# భీమవరంలో మీ మార్ట్ స్టోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు




**భీమవరం ; అక్టోబర్ 8 మీ వార్త జిల్లా ప్రతినిధి.** భీమవరం వైఎస్సార్ కాలనీలో మీ మార్ట్ స్టోర్ ను గురువారం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. ఈ స్టోర్ లో మార్కెట్ ధరల కంటే తక్కువ ధరలకే సుమారు 70 నుంచి 250 సరకులు లభిస్తాయని, పప్పు దినుసులు, వంటనూనెలు, సుగంధ ద్రవ్యాలు, ప్యాకేజ్డ్ పిండి ఉత్పత్తులు, పర్సనల్ కేర్ సోప్లు, డిటర్జెంట్ లు వంటి ప్రతిరోజూ అవసరమయ్యే వస్తువులు అందుబాటులో లభిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఎస్ వో సరోజినీ, ఏఎస్ వో రవిశంకర్, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# కోలాహలంగా వైయస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణ.

**కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ.**

**అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం.**

**అనంతగిరి,అక్టోబర్ 8 ( మీ వార్త )**
అల్లూరి జిల్లా అనంతగిరి మండల పరిధిలోని కివర్ల,పెద్దకోట,పినకోట,జీనబాడు నాలుగు పంచాయితీలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు,మండల పార్టీ అధ్యక్షులు కొర్ర సూర్యనారాయణ శ్రేణుల సమక్షంలో అత్యంత ఘనంగా,కోలాహలంగా నిర్వహించరు.ఈ కార్యక్రమానికి అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం ముఖ్య అతిథిగా హాజరై,పార్టీ జెండాలను ఆవిష్కరించారు.అనంతరం పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తలకు వై ఎస్ ఆర్ పార్టీ అధికారిక ఐడెంటిటీ (ఐడీ) కార్డులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే అసలైన వెన్నుముక అని కొనియాడారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాయకుల కంటే కార్యకర్తల పాత్రే అత్యంత కీలకమైనదని స్పష్టం చేశారు.స్థానికంగా వైయస్సార్‌సీపీకి లభిస్తున్న విశేష ప్రజాదరణను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తు ప్రియతమా నేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి,ప్రవేశపెట్టిన నవరత్న పథకాలు క్రెడిట్ చోరిచేసి ప్రజలను అసంపూర్తితో చలిచాలని పథకాలు అందిస్తున్నారని విమర్శించారు.గిరిజన ప్రాంతాల సర్వాంగీణ అభివృద్ధికి,పేద ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పునరుద్ఘాటించారు.ఐడీ కార్డుల పంపిణీతో కార్యకర్తలకు పార్టీలో మరింత గుర్తింపు మరియు భద్రత లభిస్తుందని,ఐ డి కార్డులు పొందిన ప్రతి ఒక్కరికి రూ 2 లక్షలు ఇన్సరెన్స్ తో పాటు ప్రమాద భీమా రూ 5 లక్షలు కుటుంబానికి భీమా పథకం లభిస్తుందని తెలిపారు.పార్టీ నిబంధనలకు లోబడి,ప్రజా సమస్యల పరిష్కారానికై నాయకులు కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏం పి పి టి మితుల,శెట్టి నీలవేణి,మండల పరిశీలకులు ఎస్ సన్యాసి రావు,ఫోరమ్ అధ్యక్షులు అప్పారావు,మండల ప్రధాన కార్యదర్శి గుజ్జెల మధుసూదన్,స్థానిక మాజీ సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,వార్డుసభ్యులు, వైయస్సార్‌సీపీ



సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ఇందుకూరుపేటలో వైఎస్ఆర్సీపీ విస్తృతస్థాయి సమావేశం..

**రానున్న స్థానిక ఎన్నికలపై కార్యకర్తలకు దిశానిర్దేశం..**

**మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి..**

**దేవీపట్నం,అక్టోబర్ 08(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**
దేవీపట్నం మండలం, ఇందుకూరుపేట గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు గారపాటి మురళి అధ్యక్షతన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల సమావేశం అలాగే మండల విస్తృతస్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ముందుగా దివంగత మహానేత డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంపచోడవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు, నియోజకవర్గ ఇంచార్జి నాగులపల్లి ధనలక్ష్మి, నియోజకవర్గ పరిశీలకులు కర్రి పాపారాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇచ్చిన





హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు నేడు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా.ప్రతి కార్యకర్త ఇప్పటి నుండే క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్ ను బలోపేతం చేసి, ప్రతి గ్రామంలో వైఎస్ఆర్సీపీ జెండా రెపరెపలాడేలా కృషి చేయాలని కోరారు.గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి అండగా నిలవాలని సూచించారు.అందరూ సమష్టిగా,ఐక్యంగా పనిచేస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో మనదే ఘన విజయమని, దేవీపట్నం మండలంలో వైఎస్ఆర్సీపీ సత్తా చాటాలని అన్నారు.ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ కన్వీనర్లు,మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీ లు,మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్లు, రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ, మండల వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గున్నారు.

# వృత్తి నైపుణ్యాలు పెంచుకోవాలి

**సహాయ కార్మికాధికారి గోపీకుమార్**

**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 8 (మీ వార్త ప్రతినిధి)**
భవన నిర్మాణ కార్మికులు ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా వృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలని సహాయ కార్మికాధికారి ఎ. గోపీకుమార్ సూచించారు. స్థానిక ఎస్వీఆర్ సర్కిల్ సమీపంలోని విజయభారతి ఐటీఐలో జాతీయ నిర్మాణ అకాడమీ, ఏపీ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతుల్లో గురువారం ఆయన మాట్లాడారు.నైపుణ్యం కలిగిన కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని, వెల్ఫేర్ బోర్డు కార్మికుల నైపుణ్యాభివృద్ధికి, ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కార్మికులు నిత్య విద్యార్థులుగా ఉండాలని కోరారు.శిక్షకుడు నందం సూర్యచక్ర మాట్లాడుతూ ప్రస్తుతం తాపీ పనివారికి 15 రోజుల శిక్షణ ఇస్తున్నామని, సాంకేతిక అంశాలు, ఆధునిక పరికరాల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. శిక్షణ సహాయ సంచాలకులు ఎం. వసంతరావు ఆధ్వర్యంలో ఉభయగోదావరి జిల్లాల్లో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.




ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్ మాట్లాడుతూ రానున్న పదేళ్లలో నిర్మాణ రంగం మరింత వృద్ధి చెందుతుందని, జాతీయ నిర్మాణ అకాడమీ సర్టిఫికెట్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందని అన్నారు.కార్మిక సంఘం నాయకులు పడాల శ్రీనివాస్, పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ తాపీ, వడ్రంగం, రాడ్ బెండింగ్, పెయింటింగ్ తదితర విభాగాల కార్మికులు శిక్షణ పొందాలని, వెల్ఫేర్ బోర్డులో నమోదు కాని వారు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు, కోడె సాయిబాలాజీ, శిక్షణ పొందుతున్న కార్మికులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## ఎంపీ ఈటల రాజేందర్

**సికింద్రాబాద్ :** దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఎన్ హెచ్ ఎం కింద పనిచేస్తున్న ఉద్యోగులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు క్రమబద్ధీకరించి, పర్మినెంట్ ఉద్యోగులుగా కొనసాగిస్తున్నాయి. అయితే తెలంగాణలో మాత్రం ఇంతకాలంగా సేవలందిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఇప్పటివరకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించకపోవడం బాధాకరమని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. హెల్త్ డిపార్ట్మెంట్లో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) కింద వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న దాదాపు 17 వేల మంది ఉద్యోగులు గత 15 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారు. వీరిలో డాక్టర్లు, నర్సులు, టెక్నికల్ సిబ్బంది తదితర విభాగాలకు చెందిన ఉద్యోగులు ఉన్నారని అన్నారు. ఎన్ హెచ్ ఎం పథకంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూరుస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో ఉద్యోగుల విధివిధానాలు, ఉద్యోగ భద్రత, ఇతర సౌకర్యాలపై తగిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. గత 10 15 సంవత్సరాలుగా ఆరోగ్య శాఖలో కీలకమైన సేవలు అందిస్తున్న సుమారు 17 వేల మంది ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను డాక్టర్ల నుంచి టెక్నికల్ సిబ్బంది వరకు పర్మినెంట్ చేయాలన్న వారి డిమాండ్ను ప్రభుత్వం



సానుకూలంగా పరిశీలించాలని అన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 13న రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ల ముందు ఔఊఓ ఉద్యోగులు చేపట్టనున్న ధర్నాకు నా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ఔఊఓ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మె తో నిలిచిన వైద్య సేవలు..

**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల అవస్థలు... పట్టించుకోని ప్రభుత్వం**

**కాకినాడ, అక్టోబర్ 8 (మీ వార్త ప్రతినిధి )** వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని కాంట్రాక్టు నర్సులు, పారా మెడికల్ సిబ్బంది నిరవధిక సమ్మె లోకి వెళ్లడంతో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి నందు అన్ని రకాల వైద్య సేవలు స్తంభించాయి.. ఆసుపత్రి లో చికిత్సకు వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీనితో ప్రభుత్వం తీరు పట్ల రోగులు, వాళ్ళ సహాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. కాంట్రాక్టు సిబ్బంది నెల రోజులు గా తమ సమస్యలు ప్రభుత్వం దృష్టి కి తీసుకోని వెళ్లేందుకు విధులకు ఆటంకం కలగకుండా వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేశారు.. ప్రభుత్వం నుండి ఎటువంటి చలనం లేకపోవడంతో పూర్తి స్థాయిలో విధులు బహిస్కరించారు.ధర్నా చౌక్ వద్ద రిలే నిరాహారదీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్టు పద్దతిలో తక్కువ వేతనాలు తో పని చేస్తున్న ప్రభుత్వ పెద్దలు కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను తక్షణమే రెగ్యులర్ చెయ్యాలని అప్పటి వరకు వంద శాతం గ్రాస్ శాలరీ అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించి స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసే వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు.



# జున్నూరులో రూ.2.82 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు...



**పాలకొల్లు అక్టోబర్ 8 మీ వార్త జిల్లా ప్రతినిధి.**పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో మంత్రి నిమ్మల రామానాయుడు చేస్తున్న కృషిలో భాగంగా పోడూరు మండలం జున్నూరు గ్రామంలో రూ.2.82 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను గురువారం కూటమి నాయకులు ప్రారంభించారు. మంత్రి నిమ్మల రామానాయుడు నిధులు మంజూరు చేయడంతో గ్రామంలో సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, సీసీ వాల్, ర్యాంపు తదితర నిర్మాణ పనులు చేపట్టారు. పనులు పూర్తికావడంతో గ్రామ ప్రజలకు రహదారి సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చాయి. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# పాయకరావుపేటలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ




**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,**అక్టోబరు 8 : పాయకరావుపేట మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు డి మణి ఆధ్వర్యంలో గురువారం రోడ్డు భద్రతపై అవగాహనా ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా పాయకరావుపేట పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ యజ్జల తాతయ్యలు మాట్లాడుతూ... వాహన చోదకులు ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపకూడదని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని వారు, లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదని సీట్ బెల్ట్ ధరించకుండా కార్ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. మహిళల భద్రతకు ప్రభుత్వం "అభయ" కార్యక్రమం రూపొందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిఎం ఎస్ ప్రభాకరరావు, డిప్యూటి ఎంపిడిఓ ఎస్ జీవనలత, వెలుగు సిసిలు, పాయకరావుపేట మహిళా సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో-- ఘన సత్కారాలు



**మామిడికుదురు అక్టోబర్ 8 ( మీ వార్త విలేఖరి)** మామిడికుదురు అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు ఎంపీపీ, ఎంపీటీసీ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు.నీతిపూడి చంద్రరావు క్స వీజుా, భూపతి వెంకటపతి క్స సోషలవెలఫర్ ఆఫీసర్ , చింతా భాస్కరావు క్స టీచర్, బొడ్డపల్లి పుల్లయ్య క్స ఎంప్లాయ్,కుసుమ. శ్రీధర్ గారు క్స బ్యాంక్ మేనేజర్, బళ్ళ శ్రీనివాసరావు జుఇ సర్పంచ్, నీతిపూడి మహేష్, బొంతు మాణిరాజ్,నెల్లి దుర్గాప్రసాద్,బత్తుల జనార్దనరావు,కుసుమ పెరుమాళ్ళ కుమార్, కోట రామచందర్ రావు, మట్టా సత్తిబాబు, పొలమూరి సత్యనారాయణ జుఇ ఎంపీటీసీ,కొల్లాబత్తుల వెంకటరమణ,బత్తుల శేఖర్, ఈతకోట రమణ, విప్పర్తి రెడ్డి, పొలమూరి గోపాల్, మట్టా వెంకటేష్,కుసుమ శ్రీను,పిల్లి శ్రీను,భూపతి సురేష్, పొలమూరి శివ కుమార్,ఇల్లూరి. శ్రీను, ఇల్లూరి,ఇల్లూరి వెంకట్, నేరేడిమెల్లి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు
కలిగితి. పల్లంరాజు అధ్యక్షులు మామిడికుదురు మండల అంబెడ్కర్ యువజన సంక్షేమ సంఘం



# స్పిరిట్‌లో ప్రభాస్ డబుల్ లుక్..

## సెకండాఫ్‌లో ఊహించని అవతారం?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న అత్యంత ఆసక్తికరమైన ప్రాజెక్టుల్లో 'స్పిరిట్' ఒకటి. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో తనదైన మేకింగ్ శైలిని చూపించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా తొలిసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే 'స్పిరిట్' గురించి వస్తున్న వార్తలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. తాజాగా ఈ చిత్రంలో ప్రభాస్ పాత్రకు సంబంధించి ఓ ఆసక్తికరమైన సమాచారం ప్రచారంలోకి వచ్చింది. ఈ సినిమాలో ప్రభాస్ గతంలో ఎన్నడూ కనిపించని విధంగా రెండు భిన్నమైన లుక్స్‌లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ప్రచారంలో ఉన్న సమాచారం ప్రకారం.. 'స్పిరిట్'లో ప్రభాస్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్రకు తగ్గట్టుగా ఒక ప్రత్యేకమైన లుక్‌లో ఆయన కనిపిస్తారని తెలుస్తోంది. అయితే సినిమా ద్వితీయార్థంలో ప్రభాస్ మరో భిన్నమైన అవతారంలో కనిపిస్తారనే ప్రచారం ఇప్పుడు ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ రెండు లుక్స్ మధ్య వ్యత్యాసం ఎలా ఉండబోతోంది? కథలో వచ్చే మలుపులకు ప్రభాస్ పాత్ర ఎలా అనుసంధానమై ఉంటుంది? అనే విషయాలపై అభిమానులు చర్చించుకుంటున్నారు. అయితే ఈ వివరాలపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 'స్పిరిట్'లో మాఫియా నేపథ్యానికి కూడా ప్రాధాన్యత ఉండనున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభాస్ పాత్రలో వచ్చే మార్పులు కథను ఏ మలుపు తిప్పుతాయన్నది ఆసక్తికరంగా మారింది. పోలీస్ అధికారిగా ఆయన కనిపించే విధానం ఒకవైపు ఉంటే, ద్వితీయార్థంలో మరో కోణంలో కనిపించడం సినిమాకు కీలక ఆకర్షణగా నిలవవచ్చని అభిమానులు భావిస్తున్నారు. అయితే కథ, పాత్రల స్వరూపం, ప్రభాస్ లుక్స్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న సమాచారం నిజమైతే.. ప్రభాస్‌ను సరికొత్తగా చూపించేందుకు సందీప్ రెడ్డి వంగా ప్రత్యేకంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు భావించవచ్చు. ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా క్రేజ్, సందీప్ రెడ్డి వంగా సినిమాల్లో కనిపించే తీవ్రత, విభిన్నమైన పాత్రల రూపకల్పన ఈ ప్రాజెక్టుపై అంచనాలను పెంచుతున్నాయి. దర్శకుడి గత చిత్రాలు ప్రేక్షకుల్లో సృష్టించిన ప్రభావం నేపథ్యంలో 'స్పిరిట్' ఎలా ఉండబోతోందనే ఆసక్తి నెలకొంది.




# దండోరా దర్శకుడితో నితిన్ 'అలియాస్ రుక్మిణి'.. విడుదల తేదీపై కీలక అప్‌డేట్!

టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. ఒకవైపు హీరోగా 'ది ప్యారడైజ్' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకొని మరోవైపు నిర్మాతగా వైవిధ్యమైన ప్రాజెక్టలను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలోనే యంగ్ హీరో నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా రొమాంటిక్ డ్రామా 'అలియాస్ రుక్మిణి' చిత్రానికి ఆయన నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 'దండోరా' చిత్రంతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న మురళి కాంత్ దేవోత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండటంతో, టాలీవుడ్ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇదిలా ఉంటే, ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించి చిత్ర యూనిట్ తాజాగా ఓ క్రేజీ అప్‌డేట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా విడుదలకు సంబంధించిన ముఖ్యమైన అప్‌డేట్‌ను రేపు ఉదయం సరిగ్గా 10:08 గంటలకు అధికారికంగా ప్రకటించనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రపు గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను క్రియేట్ చేయగా, ఇప్పుడు రాబోయే రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు, ఈ చిత్రంలో నితిన్ సరసన నటిస్తున్న హీరోయిన్ ఎవరనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. త్వరలోనే దీనిపై కూడా చిత్ర బృందం నుంచి క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాకు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. 'యూనిసానిమస్ ప్రొడక్షన్స్' పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.



# గ్లామర్‌కే పరిమితం కావాలనుకోవడం లేదు.. ఇకపై అలాంటి పాత్రలే చేస్తా

బాలీవుడ్‌లో తన గ్లామర్‌తో పాటు నటనతోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ దిశా పటాని ఇప్పుడు తన కెరీర్ విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎక్కువగా గ్లామర్‌కు ప్రాధాన్యం ఉన్న పాత్రల్లో కనిపించిన ఈ ముద్దుగుమ్మ.. ఇకపై వైవిధ్యమైన, బలమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణం, ఇప్పటివరకు నేర్చుకున్న విషయాలు, భవిష్యత్తులో ఎలాంటి పాత్రలు చేయాలనుకుంటోందనే అంశాలపై దిశా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. దిశా పటాని తొలిసారిగా 'ఎంఎస్ ధోనీ: ది అన్‌టోల్డ్ స్టోరీ' సినిమాతో ప్రేక్షకులకు పరిచయమైంది. భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో ఆమె నటనకు మంచి గుర్తింపు లభించింది. ఆ సినిమా విడుదలై పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా తన ప్రయాణాన్ని గుర్తు చేసుకుంది. ఈ పదేళ్లలో నటిగా ఎన్నో విషయాలు నేర్చుకున్నానని దిశా తెలిపింది. విభిన్నమైన అనుభవాలు తనను మరింత పరిణతి చెందిన నటిగా తీర్చిదిద్దాయని చెప్పింది. ఇప్పటివరకు తాను ఎక్కువగా గ్లామర్‌కు ప్రాధాన్యమున్న సినిమాల్లో నటించినప్పటికీ, ఇకపై తన కెరీర్‌లో కొత్త ప్రయోగాలు చేయాలనుకుంటున్నట్లు వెల్లడించింది. సినిమా పరిశ్రమలో గ్లామర్‌తో గుర్తింపు తెచ్చుకోవడం ఒక ఎత్తయితే, నటిగా విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించడం మరో ఎత్తు. ఈ విషయాన్ని దిశా పటాని కూడా గుర్తించినట్లు ఆమె వ్యాఖ్యలను బట్టి అర్థమవుతోంది. ఇకపై ఒకే తరహా పాత్రలకు పరిమితం కాకుండా, తనలోని నటనా ప్రతిభను బయటపెట్టే అవకాశాల కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పింది. కేవలం తెరపై అందంగా కనిపించడమే కాకుండా, కథలో కీలక పాత్ర పోషించే క్యారెక్టర్లు చేయాలని ఉందని దిశా తెలిపింది. ప్రేక్షకులు తన పాత్రతో భావోద్వేగపరంగా అనుసంధానమయ్యేలా ఉండాలని, కథను ముందుకు తీసుకెళ్లడంలో ఆ పాత్రకు ప్రాధాన్యం ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం దిశా పటాని 'హోలీగార్డ్స్ సాగా: ది పోర్టల్ ఆఫ్ ఫోర్స్' అనే హాలీవుడ్ చిత్రంలో నటిస్తున్నట్లు సమాచారం. భారతీయ సినిమాలతో పాటు అంతర్జాతీయ ప్రాజెక్టుల్లోనూ అవకాశాలను అందిపుచ్చుకుంటున్న ఆమెకు ఈ చిత్రం కెరీర్‌లో మరో కీలక అడుగు కానుంది.



# 'పని కట్టుకుని మరి చేస్తున్నారు.. ఎందుకు ఇలాంటి పనులు'

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ సంచలన కామెంట్స్ చేశారు. సోషల్ మీడియాలో తనపై, భార్య రష్మికపై వస్తున్న ట్రోల్స్, నెగిటివిటీపై సీరియస్‌గా స్పందించారు. రణబాలి ట్రైలర్ ఈవెంట్‌కు హాజరైన విజయ్.. విమర్శలపై స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. నా సెల్ఫ్ కాన్ఫిడెన్స్ వాళ్లకు బలుపులా అనిపిస్తే నేను తగ్గాలా? ఎవరికోసం నేను మారబోనంటూ వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌లో 90 శాతం కావాలని ఒక గ్రూప్ క్రియేట్ చేస్తున్నవేనని విజయ్ దేవరకొండ ఆరోపించారు. ఒక 50 మంది కూర్చుని ఒక్కొక్కరు 20 నుంచి 1000 అకౌంట్స్ క్రియేట్ చేసి కావాలని నెగిటివిటీని సృష్టిస్తున్నారని విజయ్ విమర్శించారు. రణబాలి సినిమా ట్రైలర్ రాకముందే ఇది బ్రిటీశ్ సినిమా అంటూ కొన్ని వర్గాలు కావాలని వ్యతిరేక ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎవరినైనా కలవకుండానే, వ్యక్తిగతంగా తెలియకుండానే ఇలా బలమైన అభిప్రాయాలను క్రియేట్ చేయడం వెనుక ఒక పెద్ద మెషినరీ పనిచేస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. తెలుగు సినిమా అయిన రణబాలి కాకుండా మనం జైలర్-2కు పోదాం అని సడెన్‌గా 50 అకౌంట్స్ నుంచి ఒకే రీల్ షేర్ అవుతుందన్నారు. అందరూ ఒకే అభిప్రాయాన్ని రీల్‌గా షేర్ చేస్తున్నారంటే ఎవరో కూర్చొని డబ్బులు పెట్టి మరీ చేయిస్తున్నారని అర్థం.. వ్యవస్థ అలా తయారైంది. దీన్ని మనం ఆపలేమన్నారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ..' ఇప్పుడు డబ్బులు ఇచ్చి చేయిస్తున్న వాడు రేపు ఏఐతో కూడా అదే పని చేయిస్తారు. అప్పుడు ఈ పనిచేసే వాళ్లు ఏం చేస్తారు? సినిమాను ప్రచారం చేయడానికి నేను సపోర్ట్ చేస్తా. ఎవరో ఒకరు బాగుపడతారు. అదే టూల్‌ను ఒకరిని కిందకు లాగడానికి ఉపయోగిస్తే ఎందుకురా ఈ పనులు అనిపిస్తుంది. ఇలా ఇండస్ట్రీలో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి నాకు ఏడేళ్లు పట్టింది. నేను ఖాళీ చేతులతో వచ్చి, నాకు నచ్చిన సినిమాలు చేసుకుంటూ వచ్చా. ఏడేళ్ల నుంచి అర్థం కాలేదు. గత ఏడాది ఈ విషయంలో క్లారిటీ వచ్చింది. నాకు ఏం జరుగుతుందో అర్థమైంది' అనిఅన్నారు.